PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 313 | విజయవాడ, బుధవారం 14 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 14 June 2023 | Rs

మోడీ విధానాలకు నిరసనగా

జులై 18న ఢిల్లీలో జాతీయ సదస్సు

- సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత

లోపలి పేజీలో..

పోటీలను ప్రారంబిస్తున్న మాస్టర్ ప్రియాంక, చుక్కపల్లి అరుణ్‌కుమార్

చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రావీణ్యత పెంచుకోవాలి

- చేగువేరా మెమోరియల్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ప్రారంభం

లోపలి పేజీలో..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావును అరెస్టు చేసి ఈడ్చుకెళ్తున్న పోలీసులు

చించినాడలో మళ్లీ ఉద్రిక్తత

- వి శ్రీనివాసరావు, ఎంఎల్ఎ నిమ్మల సహా పలువురి అరెస్ట్
- ఐద్వా నాయకురాలికి తీవ్రగాయాలు
- ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి- యలమంచిలి, తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి), అమరావతి బ్యూరో

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో మరోసారి ఉద్రిక్తత చేసుకుంటుంది. పోలీసులు అరెస్టులకు, దాడులకు పాల్పడంతో ఈ పరిస్థితి తలెత్తింది. చించినాడ గ్రామంలోని పెరుగులంక భూముల్లో అధికార పార్టీ నాయకులు అక్రమంగా తవ్వి మట్టిని తరలిస్తుండడాన్ని నిరసిస్తూ దళితులకు సంఘీభావంగా అఖిలపక్షం ఆధ్వర్యాన గ్రామంలో మంగళవారం సభ జరిగింది. అనంతరం సిపిఎం, టిడిపి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పెరుగులంక భూములను పరిశీలించేందుకు ర్యాలీగా వెళ్తుండగా పోలీసులు ఒక్కసారిగా వారిపై విరుచుపడ్డారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిపిఎం నాయకులు కౌరు పెద్దిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, గ్రామానికి చెందిన దళితులు బాసిన శ్యామల, కానేటి ప్రియాంక, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు సహా సుమారు 40 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ఒక ప్రయివేట్ బస్సులోకి బలవంతంగా ఎక్కించారు. దీంతో, ఈ వాహనానికి అడ్డుగా స్థానికులు, కార్యకర్తలు నిలబడి నిరసన తెలిపారు. వారిని పోలీసులు బలవంతంగా పక్కకు నెట్టేసి నాయకులను తీసుకెళ్లారు. వారిని ఏ స్టేషన్లకు తరలిస్తున్నారో తొలుత తెలియని పరిస్థితి నెలకొంది. వారిని ఆచంట వైపు తీసుకెళ్తున్నట్లు తెలుసుకున్న సిపిఎం, టిడిపి, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు కచేరి సెంటర్‌లో ఆ స్కూల్ బస్సును అడ్డుకోబోగా, వారి పట్ల పోలీసులు విచక్షణారహితంగా మిగతా 2లో

శ్రీహరి కోటను దాటని 'నైరుతి'

- మరికొన్ని రోజులు ఎండలు, వడగాడ్పులే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోకి ఈ నెల 8న నెల్లూరు జిల్లా శ్రీహరి కోట వద్ద ప్రవేశించిన నైరుతి రుతపవనాలు ముందుకు కదలకుండా అక్కడే నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలో మరికొన్ని రోజులపాటు అత్యధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు వీచే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మంగళవారం తెలిపింది. ఈ నెల 17 వరకు నైరుతి ముందుకు కదలకపోవచ్చని తెలిపింది. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో 45 డిగ్రీలు, ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44.9 డిగ్రీలు, కాకినాడ జిల్లా సీతంపేటలో 44.7 డిగ్రీలు, పల్నాడు జిల్లా రవిపాడులో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 112 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 220 మండలాల్లో వడగాడ్పులు వీచాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

చైనాలో పాలస్తీనా అధ్యక్షుని పర్యటన

- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం

లోపలి పేజీలో..

బెంబేలెత్తిస్తున్న బిపర్‌జోయ్

- రేపు తీరం దాటనున్న తుపాను
- గుజరాత్‌లో కల్లోల పరిస్థితులు
- పెద్ద ఎత్తున సహాయక చర్యలు
- వేలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- తీర ప్రాంతానికి భారీ ముప్పు?

గుజరాత్‌లోని ఓఖా వద్ద హెలికాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలిస్తున్న ఇండియన్ కోస్టుగార్డు

గాంధీనగర్ : భారత్, పాకిస్తాన్‌లో బిపర్‌జోయ్ తుపాను బెంబేలెత్తిస్తోంది. పాక్‌లోని కరాచీ, భారత్‌లోని గుజరాత్ తీర ప్రాంతం చిగురుటాకులా వణికిపోతున్నాయి. అరెబియా తీర ప్రాంతమంతా భారీ ఎత్తున అలలు ఎగిసిపడుతున్నాయి. తీర ప్రాంతానికి సమీపంలోని ప్రజలను పెద్ద సంఖ్యలో సహాయక శిబిరాలకు తరలిస్తున్నారు. సైన్యం రంగంలోకి దిగి హెలికాప్టర్ల ద్వారా, ఇతర మార్గాల ద్వారా ప్రజలను తరలించే పనిలో నిమగ్నమైంది. మరోవైపు గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి క్షేత్రాన్ని నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ తుపాను కారణంగా సిక్కా ఓడరేవు నుంచి పెట్రోలు, డీజిల్ ఎగుమతులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

గుజరాత్‌కు బిపర్‌జోయ్ అనే పెను తుపాను ముప్పు పొంచి ఉంది. ఇది తీరం దాటేటప్పుడు భీకర విధ్వంసాన్ని సృష్టించే ప్రమాదం లేకపోలేదని వాతావరణ కేంద్ర నిపుణులు అంటున్నారు. ఈ నెల 15న తీరం దాటే అవకాశం ఉన్న తుపాను గుజరాత్‌ను ముఖ్యంగా పశ్చిమ తీర ప్రాంతాన్ని వణికించనుందని, తీవ్ర నష్టం సంభవించనుందని ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. వేలాది మందిని తీర ప్రాంతం నుంచి ఖాళీ చేయిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం భారత వాతావరణ శాఖ (ఐఎండి), ఇండియా నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఎన్‌సిఓఐసి) సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారానికి పోర్‌బందర్‌కు పశ్చిమ నైరుతి దిశలో 300 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని, గత ఆరు గంటల నుంచి గంటకు 12 కిలోమీటర్ల వేగంగా కదులుతున్న బిపర్‌జోయ్ ఈ నెల 15 సాయంత్రం అతి తీవ్ర తుఫానుగా తీరం దాటనుందని ప్రకటనలో తెలిపాయి. మాండ్వి (గుజరాత్) - కరాచి (పాకిస్తాన్) మధ్య జఖౌ పోర్ట్ (గుజరాత్) వద్ద తీరం దాటే అవకాశం ఉందని తెలిపాయి. ప్రస్తుతం ఇది కాస్త బలహీనపడినప్పటికీ.. తీరం దాటే సమయంలో ఈ తుపాను తీవ్ర విధ్వంసం సృష్టించనుందని హెచ్చరించాయి. ఈ తుపానుతో కచ్, దేవ్‌భూమి ద్వారక, కచ్, పోరుబందర్, జామ్‌నగర్, మోర్బీ, జునాగఢ్, రాజ్‌కోట్ జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి. ఇళ్లు, రోడ్లు, విద్యుత్ లైన్లు, టెలిఫోన్ పోల్స్, పంటలు, రైల్వే నెట్‌వర్క్‌లు దెబ్బతింటాయని తెలిపాయి.

సౌరాష్ట్రలోని మిగతా జిల్లాలు, గుజరాత్ ఉత్తర ప్రాంతాలకు కూడా భారీ వర్షసూచన చేశాయి. ఉత్తర గుజరాత్, దక్షిణ రాజస్థాన్‌లోనూ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపాయి. మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని హెచ్చరించాయి. ఇప్పటికే సముద్రంలోకి వెళ్లినవారు, రిగ్‌లపై పనిచేస్తున్నవారిని తీరానికి తిరిగిరావాల్సిందిగా కోరాయి. ఈ తుపానుతో అరేబియా సముద్రం అల్లకల్లోంగా మారనుందని, అలలు ఉవ్వెత్తున 2-3 మీటర్ల ఎత్తున ఎగిసిపడే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో 3 నుంచి 6 మీటర్ల ఎత్తున ఎగసిపడే అవకాశం ఉందని తెలిపాయి. గంటకు సగటున 150-160 కి.మీ వేగంతో భీకర ఈదురు గాలులు, గరిష్టంగా గంటకు 180 కి.మీ వేగం వరకు వీచే అవకాశం కూడా ఉందని హెచ్చరించాయి.

వర్షాలు, గాలుల తీవ్రతకు పంటలు, పంట్ల తోటలు దెబ్బతింటాయి హెచ్చరించాయి. సముద్ర తీరం నుంచి 10 కి.మీ దూరం వరకు ఉన్న గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా సూచించింది. అలాగే కచ్, సౌరాష్ట్రలోని ప్రజలను మిగతా 7లో

విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- ట్రు అప్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని తీర్మానం
- ఉద్యమ కార్యాచరణకు నిర్ణయం

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి- విజయవాడ

విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై విపరీతమైన భారాలు పడ్డాయని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. విద్యుత్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ సిటిజన్స్ ఫెడరేషన్ (ఎపియుసిఎఫ్), టాక్స్ పేయర్స్ అసోసియేషన్ (టిపిఎ) ఆధ్వర్యాన మంగళవారం 'పౌర స్పందన' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విజయవాడ గాంధీనగర్లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు పౌర సంఘాలు, వ్యాపార, వాణిజ్య, చిన్న పరిశ్రమలు, వృత్తి, ఉద్యోగ, కార్మిక, సామాజిక, ప్రజాసంఘాల ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు, నేతలు మాట్లాడుతూ పాలకులు భావితరాలను విద్యుత్ చక్రబంధంలో ఇరికిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్కరణల కారణంగా రాష్ట్ర ప్రజలపై ఆరు రకాలుగా విద్యుత్ భారాలు పడ్డాయని తెలిపారు. కార్పొరేట్ల దోపిడీ, పాలకుల అవినీతి, అడ్డగోలు ఒప్పందాలు, అదానీకి మేలు చేసే చర్యలు, విద్యుత్ సంస్థల అపసవ్య విధానాలు విద్యుత్ భారాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.

పలు తీర్మానాలు ఆమోదం

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల వసూళ్లను నిలిపివేయాలని, ఈ విధానాన్నే రద్దు చేయాలని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను, ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. విద్యుత్ సుంకం, ఫిక్స్ ఛార్జీలు తగ్గించాలని, సోలార్ విద్యుత్, స్మార్ట్ మీటర్ల అంశాలపై అదానీ తదితర కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, విద్యుత్ ఛార్జీలను నెలవారీగా పెంచే విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని, సోలార్ విద్యుత్‌కు గతంలో మాదిరిగా నెట్ మీటరింగ్ విధానం, రాయితీలు కొనసాగించాలని, విద్యుత్ పంపిణీ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన అన్ని రకాల బకాయిలూ సత్వరమే చెల్లించాలని, విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి), వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే రీతిలో నిర్ణయాలు తీసుకోవాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, నియంత్రణ మండలి వినియోగదారులు, ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలపై చర్చించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

కార్యాచరణ

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం కార్యాచరణ రూపొందించింది. దీనిలో భాగంగా విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక ఏర్పాటైంది. వారం రోజుల్లోగా రాష్ట్ర స్థాయి ఆన్లైన్ సమావేశం నిర్వహించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల అంశంపై ప్రజాప్రతినిధులు, గవర్నర్, విద్యుత్ పంపిణీ సంస్థల యజమానులకు వినతిపత్రాలు ఇవ్వాలని తీర్మానించింది. ప్రజల భాగస్వామ్యం కోసం పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టాలని, సామాజిక మాధ్యమాల ద్వారా నిరసనలు తెలపాలని, బిజిలీ బంద్‌తో సహా పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించే అంశంపై అన్ని సంఘాలతో చర్చించాలని సమావేశం నిర్ణయించింది. టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంవి.అంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, ఎపియుసిఎఫ్ కన్వీనర్ సిహెచ్.బాబూరావు, టిపిఎ అధ్యక్ష. కార్యదర్శులు సాంబిరెడ్డి, ఎంవి.ఆంజనేయులు, వివిధ వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, పౌర, ప్రజాసంఘాల ప్రతినిధులు పార్ధసారథి, కె.ఈశ్వరరావు, వినోద్, పాలరాజు, భాస్కర్, వెలగా శ్రీను, శ్రీహరి, సుంకర అజాద్, చక్రవర్తి, బెంజిమెన్, రాంప్రసాద్, తిరుమల రావు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మాలతి, మహేశ్వర రావు, యేసు, శరత్ తదితరులు మాట్లాడారు.

4 వారాలకు మించి

ఖాళీలు ఉండకూడదు

- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్యారోగ్యశాఖలో నాలుగు వారాలకు మించి ఖాళీలు ఉండకూడదని, ఎప్పటికప్పుడే భర్తీ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. రిక్రూట్‌మెంటు వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయాలని, ఐఎఎస్ అధికారి నేతృత్వంలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సూచించారు. వైద్యారోగ్యశాఖపై మంగళవారం క్యాంపు కార్యాలయంలో సిఎం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండకూడదని, ఫిర్యాదు చేయడానికి టెలిఫోన్ నెంబరును ప్రతిచోటా ఉంచాలని అన్నారు. సమర్ధవంతమైన ఎస్ఒపిలను పెట్టాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, పిహెచ్‌సి, విలేజ్ క్లినిక్‌ల పనితీరు ఇందులో కీలకమని తెలిపారు. విలేజ్ క్లినిక్ స్థాయిలో క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా సేవలందుకున్న వారిలో 35,79,569 మంది హైపర్ టెన్షన్‌తో, 24,31,934 మంది డయాబెటిస్‌తో బాధ పడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

వీరందరికీ మంచి వైద్యం అందించాలని సిఎం సూచించారు. పేషెంట్‌కు చికిత్స అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయాలని చెప్పారు. క్యూఆర్ కోడ్ ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వారి ఆరోగ్య వివరాలను ఇందులో నమోదు చేయాలని తెలిపారు. వీటితోపాటు సికిల్ సెల్ మిగతా 2లో

పొగాకు వేలం అడ్డగింత

- లో గ్రేడ్ పొగాకును రూ.200కు కొనాలని రైతుల డిమాండ్

సిండికేటై తక్కువ ధరకు పొగాకును వేలంలో పాడుతున్న వ్యాపారులు

ప్రజాశక్తి- టంగుటూరు

పొగాకు వ్యాపారులు సిండికేట్ కావడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాన్ని అడ్డుకున్నారు. అధికారులు ప్రేక్షక పాత్రపై కన్నెర్ర చేశారు. లోగ్రేడ్ పొగాకును రూ.200కు కొనాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో పొగాకు వేలం కేంద్రం వద్ద మంగళవారం ఆందోళనకు దిగారు. టంగుటూరులోని కొండపి రోడ్డులోగల పొగాకు బోర్డుకు మండలంలోని పొందూరు గ్రామ రైతులు 880 బేళ్లను తెచ్చారు. లోగ్రేడ్ పొగాకు ధరను వ్యాపారులు తగ్గిస్తూ వేలం పాడారు. వారం క్రితం కిలోకు రూ.167 ధర లభించింది. దీన్ని క్రమంగా తగ్గించేస్తూ వచ్చారు. సోమవారం రూ.163కు కొన్నారు. మంగళవారం రూ.160 ధర మించకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతసేపు వేచిచూసినా వ్యాపారులు ధర పెంచకపోవడంపై వేలాన్ని అడ్డుకున్నారు. దీంతో, దాదాపు రెండు గంటలపాటు వేలం నిలిచిపోయాక పొగాకు బోర్డు అధికారులు రైతులతో చర్చించారు. అనంతరం వ్యాపారులను పిలిచి మాట్లాడాక వేలం ప్రక్రియ తిరిగి ప్రారంభమైంది. రూ.163కు కొనుగోలు చేశారు. నెంబర్ గ్రేడ్ పొగాకు రూ.250కు, లోగ్రేడ్ పొగాకు రూ.200కు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అమ్మేదిలేదంటూ వేలాన్ని మళ్లీ అడ్డుకున్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలం కావడంతో వేలం ఆగిపోయింది. తమ పక్షాన నిలబడాల్సిన అధికారులు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి పునరావృతం అయితే, పొగాకు వేలాన్ని జరగనివ్వబోమని తేల్చి చెప్పారు. ఈ మేరకు పొందూరు గ్రామ రైతులు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణరావుకు, వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. వీరిలో ఫ్లోర్ కమిటీ రైతు నాయకులు పోతుల నరసింహారావు, రైతు నాయకులు వేజెండ్ల సింగయ్య, పొందూరు గ్రామ పొగాకు రైతులు ఉన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో 84.35 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 84.35 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరిబాబు తెలిపారు. ఈ ఏడాది 2,51,653 మంది ఈ పరీక్షలకు హాజరయ్యారన్నారు. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో పరీక్షా ఫలితాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ విద్యాసంవత్సరం మార్చిలో ఫెయిలైన విద్యార్థులు 1,50,313 మంది సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకాగా, 56,767 (37.77 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 23 గడువు తేదీ అని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 88.38 శాతం మంది ఉత్తీర్ణత సాధించి కృష్ణా జిల్లా మొదటి స్థానం సాధించగా, కడప 63.32 శాతంతో చివరి స్థానంలో నిలిచిందన్నారు. కృష్ణా తర్వాత వరుసగా నెల్లూరు, పశ్చిమగోదావరి జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పశ్చిమ గోదావరి జిల్లా 97.32 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా కృష్ణా, నెల్లూరు జిల్లాలు నిలిచాయన్నారు. చివరి స్థానంలో కడప 75.95 శాతం ఉత్తీర్ణ సాధించిందని శేషగిరిబాబు పేర్కొన్నారు.

నీట్‌లో తెలుగు విద్యార్థికి తొలి ర్యాంకు

బోరా వరుణ్ చక్రవర్తి (720)

టాప్ 20 ర్యాంకర్లు వీరే..

ప్రభంజన్ జె (720 మార్కులు)	అషికా అగర్వాల్ (715)
బోరా వరుణ్ చక్రవర్తి (720)	సాయన్ ప్రధాన్ (715)
కౌస్తవ్ బౌరి (716)	హర్షిత్ బన్సల్ (715)
ప్రంజల్ అగర్వాల్ (175)	శంకర్ కుమార్ (715)
ధ్రువ్ అడ్వానీ (715)	కేసీ రఘురామ్ రెడ్డి (715)
సూర్య సిద్ధార్థ్ (715)	శుభమ్ బన్సల్ (715)
శ్రీనికేత్‌రవి (715)	భాస్కర్ కుమార్ 715)
స్వయం శక్తి త్రిపాఠి (715)	దేవ్ భాటియా (715)
వరుణ్ ఎస్ (715)	అర్నాబ్ పటి(715)
పార్థ్ ఖండేవాల్ (715)	శశాంక్ సిన్హ (715)

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న నీట్ యుజి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఎపికి చెందిన విద్యార్థి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సత్తా చాటాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బోర వరుణ్ చక్రవర్తి, తమిళనాడుకు చెందిన ప్రభంజన్ ఇద్దరూ 720/720 మార్కులు సాధించి 99.99 శాతంతో అదరగొట్టారు. ఇడబ్ల్యూఎస్ కేటగిరిలో ఎపి విద్యార్థి వైఎల్ ప్రవధాన్ రెడ్డి రెండో ర్యాంకు సాధించగా.. ఎస్‌సి కేటగిరిలో ఎపికి చెందిన కె యశశ్రీకి రెండో ర్యాంకు వచ్చింది. తెలంగాణకు చెందిన కెజి రఘురాం రెడ్డి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించాడు. నీట్‌కు అర్హత సాధించిన వారిలో యుపి, మహారాష్ట్ర, రాజస్థాన్ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఉన్నట్టు ఎన్‌టిఎ తెలిపింది. ఈ ఏడాది నీట్‌కు దేశ వ్యాప్తంగా మొత్తం 11,45,976 మంది అర్హత సాధించగా.. ఎపి నుంచి 42,836, తెలంగాణ నుంచి 42,654 మంది అభ్యర్థులు ఉన్నారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం భారత్‌తోపాటు విదేశాల్లోని పలు నగరాల్లో 4,097 కేంద్రాల్లో మే 7న నిర్వహించిన ఈ పరీక్షకు 20,87,449 మంది విద్యార్థులు హాజరయ్యారు. జూన్ 4న ప్రిలిమినరీ ఆన్సర్ కీని విడుదల చేసిన ఎన్‌టిఎ.. దీనిపై జూన్ 6 వరకు విద్యార్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఎన్‌టిఎ అధికారులు తాజాగా తుది ఆన్సర్ కీతో పాటు ఫలితాలు విడుదల చేశారు. నీట్ ఫలితాల్లో టాప్ 50 అభ్యర్థుల్లో 40మంది అబ్బాయిలే ఉండగా.. 10మంది అమ్మాయిలు ఉన్నారు. అమ్మాయిల్లో పంజాబ్‌కు చెందిన ప్రంజల్ అగర్వాల్ (4వ ర్యాంకు), అషికా అగర్వాల్ (11వ ర్యాంకు) 715 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

ఎంఆర్ఎఫ్ ఒక్క షేర్ @ లక్ష

- భారత స్టాక్ మార్కెట్‌లో రికార్డ్

ముంబయి : ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్ఎఫ్ ఒక్క షేర్ ధర అక్షరాల లక్ష రూపాయలు పలికింది. మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్‌లో ఓ దశలో ఎంఆర్ఎఫ్ షేర్ ధర రూ.1,00,435.95కు చేరి నూతన రికార్డ్‌ను సృష్టించింది. భారత్‌లో రూ.1లక్ష మార్క్ అందుకున్న తొలి స్టాక్‌గా ఎంఆర్ఎఫ్ నిలిచింది. ఉదయం రూ.99,150 వద్ద ప్రారంభమైన సూచీ తుదకు రూ.99,950.65 వద్ద ముగిసింది. 2023లో ఇప్పటి వరకు ఈ షేర్ 13 శాతం పెరగ్గా.. ఏడాది వ్యవధిలో 46 శాతం ఎగిసింది. కాగా.. గడిచిన ఏడాది కాలంలో సెన్సెక్స్ 20 శాతం మాత్రమే పెరిగింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఎంఆర్ఎఫ్ నికర లాభాలు 86 శాతం వృద్ధితో రూ.313.53 కోట్లుగా నమోదయ్యాయి. ఈ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు కంపెనీ షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. చెన్నయ్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ కంపెనీ షేర్ 2012లో తొలిసారి రూ.10 వేల మార్క్‌ను చేరింది.

నేడు ఎపి ఎడ్‌సెట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ తరుపున ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023 - 24 బిఇడి, బిఇడి స్పెషల్ ఎడ్యుకేషన్లలో చేరేందుకు అర్హత ప్రవేశ పరీక్ష ఎపి ఎడ్‌సెట్ -2023 ప్రవేశ పరీక్ష బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎపి ఎడ్‌సెట్-2023 కన్వీనర్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 36 నగరాల్లో 77 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 13,672 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారంతా హాల్ టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఉదయం 7:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా హాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం హాల్ టికెట్, ప్రింటెడ్ అప్లికేషన్, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఐడి ప్రూఫ్‌ను వెంట తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల తర్వాత అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరని తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకూ కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి అనుమతి ఉండదని వెల్లడించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

సెప్టెంబరు నుంచి 'విశాఖ' కేంద్రంగా పాలన

- ఎంపి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సెప్టెంబరు నుంచి విశాఖపట్నం కేంద్రంగా పాలన సాగుతుందని, ఈ మేరకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం నుంచే అవసరమైన భవనాలను గుర్తించిందని వైసిపి ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అమిత్ షా, జెపి నడ్డా చేసినవి రాజకీయ విమర్శలు అని, వాటిపై పెద్దగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. అవినీతి జరిగుంటే ఎక్కడ జరిగిందో చెప్పాలి కదా? అని ప్రశ్నించారు. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఎప్పుడూ సత్సంబంధాలు వుండాల్సిందేనని అన్నారు. రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వంటి అంశాలపై అమిత్ షా ప్రకటన చేసి వుంటే బాగుండేదని అన్నారు. అమిత్ షా, చంద్రబాబు ఇద్దరూ రాజకీయంగా రాటుదేలినవారేనని, ఎందుకు కలిశారో వారు చెబితేనే తెలుస్తుందని అన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన రెవెన్యూ లోటు నిధులు రూ.10,400 కోట్లు సాధించడం తమ గొప్ప విజయమని తెలిపారు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నాటికి పార్టీ కార్యకర్తలను మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఆలయ భూముల పరిరక్షణకు త్వరలో జిఓ : మంత్రి కొట్టు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఆలయ భూముల పరిరక్షణకు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు త్వరలో జిఓ రానుందని దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మంగళవారం దేవాదాయశాఖ కమిషనరు ఎస్ సత్యనారాయణతో కలిసి ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మించనున్న 1933 ఆలయాల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో ఆలయానికి రూ.10 లక్షల వంతున టిటిడి శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరైనట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మల్లికార్జునస్వామి ఆలయం పునర్నిర్మాణం, ప్రాకార మండపం నిర్మాణం, సివిల్ వర్క్స్, జూలై 30 నాటికి పూర్తికావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లోని అర్చకులకు ఆయా ఆలయాల పరిధిలో స్థలం కేటాయించనున్నట్లు తెలిపారు.

ఆప్కాస్ పరిధిలోకి డైలీవేజ్ కేటగిరి ఉద్యోగులు

- భవిష్యత్తులో 'జిపిఎస్' దేశానికే రోల్ మోడల్ • ఉద్యోగ సంఘాలతో సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆప్కాస్ పరిధిలోకి డైలీవేజ్ కేటగిరి ఉద్యోగులను తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) అనేది భవిష్యత్తులో దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని, ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం చూపాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. జిపిఎస్ కోసం రెండేళ్ల కసరత్తు చేశామని, ఉభయ ప్రయోజనకరంగా ఉండేలా రూపొందించామని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎపిజెఎసి అమరావతితో సహా పలు ఉద్యోగ సంఘాల నేతలు సిఎంను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండలిలో ఉద్యోగులకు కొత్తగా జిపిఎస్ తీసుకు రావడం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఎపివివిపి ఉద్యోగుల విలీనం, పిఆర్‌సి ఏర్పాటు సహా ఉద్యోగుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తున్నామన్నారు. 2003లో ప్రభుత్వాలు ఇది అయ్యే

పనికాదని చేతులెత్తాశాయని, ఉద్యోగులు రోడ్డు మీదకు రాకూడదనే ఉద్దేశంతో ఎంతో ఆలోచన చేసినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రస్తుత జీతం బేసిక్‌లో కనీసం 50 శాతం పెన్షన్‌గా వచ్చేటట్లు ఏర్పాటు చేశామని, ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని డిఆర్‌లు జిపిఎస్‌లో ఇస్తున్నామన్నారు. రిటైరైన ఉద్యోగుల జీవన ప్రమాణాలు స్థిరంగా ఉండేందుకు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను తీసుకొచ్చామన్నారు. సిఎంను కలిసిన వారిలో ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ వలిశెట్టి దామోదర రావు, అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణి పేర్రాజు, కోశాధికారి మురళీకృష్ణమ నాయుడుతో పాటు 23 మంది ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భం గా ఒపిఎస్ బెనిఫిట్స్ వర్తించేలా నిర్ణయాలు చేసి, సిపిఎస్ ఉద్యోగుల్లో ఆనందం నింపాలని సిఎంను కోరినట్లు వారు తెలిపారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ను సిఎఫ్‌ఎమ్ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించ డంతో వారికి, వారి కుటుంబ సభ్యులకు కూడా రేషన్ కార్డులతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దయ్యా యని, వాటిని పునరుద్ధరించాలని కోరామన్నారు. 01.09.2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తయి, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారం దరికీ 2003 డిఎస్‌సి టీచర్ రిక్రూట్‌మెంట, పోలీసు రిక్రూట్‌మెంట్, గ్రూప్-2 రిక్రూట్‌మెంట్-2003 వెరసి సుమారు 9 వేలమందికి పాత పింఛను విధానం అమలు చేయాలని కోరినట్లు బొప్పరాజు తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీల్లో బ్లాక్ చేసిన వేకెన్సీలు ఇప్పించాలి

- మంత్రి బొత్సకు పిడిఎఫ్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ బదిలీల్లో సాఫ్ట్‌వేర్ లోపాలు, లేని వేకెన్సీలు చూపించడం, ఇతర కారణాలతో నష్టపోయిన ఉపాధ్యాయులకు బ్లాక్ చేసిన వేకెన్సీలు ఇప్పించాలని, వెయిటింగ్ పీరియడ్ డ్యూటీగా పరిగణించాలని పిడిఎఫ్ కోరింది. ఈ మేరకు ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, షేక్ సాబ్జి, ఐ వెంకటేశ్వరరావు మంగళవారం మంత్రి బొత్స సత్యనారాయణకు లేఖ రాశారు. 2023 బదిలీల్లో సాఫ్ట్‌వేర్ లోపాలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. లేని వేకెన్సీలు చూపించారని పేర్కొన్నారు. ఒక పాఠశాలలో ఒక వేకెన్సీ ఉంటే ఎక్కువ ఉన్నట్లు చూపించడం, సోషల్ స్కూల్ అసిస్టెంట్లకు తెలుగు వేకెన్సీలు మాత్రమే చూపించడం వంటివి జరిగాయని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ గంగవరం మండలంలో ఒక ఉపాధ్యాయుడు 40 వేకెన్సీలకు ఆప్షన్ ఇచ్చినా ఒక్కటీ సెలక్టు కాలేదని పేర్కొన్నారు. ఇలా రకరకాల కారణాలతో సీనియార్టీ లిస్టులో మెరిట్‌తో ఉండి వారు ఆప్షన్ ఇచ్చిన వేకెన్సీలు సెలక్టుకాక నష్టపోయారని తెలిపారు. ఇటువంటి వారందరూ రిలీవ్ అయ్యి ఎక్కడా సెలక్టుకాక బయట ఉన్నారని పేర్కొన్నారు. డిఇఒలకు అప్పీలు చేస్తే మిగిలిన వేకెన్సీలు కోరుకోవాలని చెబుతున్నారని లేఖలో వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బ్లాక్ చేసిన వేకెన్సీలు ఓపెన్‌చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కంపల్సరీ వెయిటింగ్ కాలాన్నీ ఆన్‌డ్యూటీగా పరిగణించాలని కోరారు.

ఐవికి మంత్రి బొత్స హామీ

సమస్యలుంటే పరిష్కరిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ ఐవికి హామీ ఇచ్చారు.

'బ్లడ్ ఫర్ మైన్స్'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

14న బ్లడ్ ఫర్ మైన్స్ పేరిట నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలంటూ ప్రతి ఏటా మాదిరిగానే ఈసారీ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 852వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, ప్లాంట్ డిజైన్, సిఎంఇ, విఎస్‌జిహెచ్ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఆస్తులను అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. కర్మాగార ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రజలను, కార్మికులను కోరారు. రాష్ట్రంలో మిగిలి ఉన్న ఒకే ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అని, దీనిని ఎలాగైనా కాపాడుకుని తీరుతామని అన్నారు.

టీచర్లు లేకుండా ప్రపంచ స్థాయి ఫలితాలా? : టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని 50 వేల టీచరు పోస్టులను భర్తీ చేయకుండా విద్యార్థులను ప్రపంచస్థాయికి తీసుకెళ్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. గుంటూరులోని తన నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాఠశాలల విలీనం, ఎయిడెడ్ పాఠశాలల రద్దు పేరుతో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని తెలిపారు. నాడు నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులను అభివృద్ధికి నోచుకోని పాఠశాలల్లో విలీనం చేయడం సరికాదన్నారు. ప్రచారం కోసం ప్రతి పథకాన్ని ఏటా రెండు మూడు సార్లు ప్రారంభిస్తూ కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారని విమర్శించారు. పిజి కోర్సులకు ఫీజు రీయింబర్సుమెంట్‌ను వైసిపి ప్రభుత్వం ఎత్తివేసిందని తెలిపారు. పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసి ప్రపంచాన్ని ఏలాలని ఎలా చెబుతారని ప్రశ్నించారు. విద్యార్థుల మనస్సులో విషబీజాలు నాటేలా సిఎం జగన్మోహన్‌రెడ్డి సోమవారం జరిగిన క్రోసూరు సభలో చిన్నారుల ఎదుట రాజకీయ ఉపన్యాసం చేయడం దారుణమని అన్నారు.

2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు ఎప్పుడు?

- యుటిఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని ఎప్పుడు అమలు చేస్తారని యుటిఎఫ్ ప్రశ్నించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం జిపిఎస్ ప్రతిపాదించి అందరినీ నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. సిపిఎస్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2004 జనవరి నుండి అమలవగా రాష్ట్రంలో 2004 సెప్టెంబరు నుండి అమలు చేశారని తెలిపారు. 2003 డిసెంబర్ నాటికి నియామక ప్రక్రియ పూర్తయిన వారికి ఒపిఎస్ అమలు చేస్తూ కేంద్రం జిఒ 57 విడుదల చేసిందని, వారందరికీ ఒపిఎస్ అమలు చేయాల్సి ఉందని వివరించారు. ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో వీరందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని, పలు సందర్భాల్లో అధికారులు నమ్మబలికారని వివరించారు. పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిలబెట్టుకోకపోగా సిపిఎస్ స్థానంలో గ్యారంటీ పెన్షన్ స్కీము తీసుకొచ్చి ఉద్యోగులకు ద్రోహం చేసిందని తెలిపారు. సెప్టెంబరు 2004కు ముందు నియామక ప్రక్రియ అయిన వారికైనా ఎటువంటి ప్రకటన చేయకుండా దాటవేయడం అందరినీ నిరాశకు గురిచేసిందని తెలిపారు. జిఒ 57 ప్రకారం అన్ని రాష్ట్రాలూ ఒపిఎస్ అమలు చేస్తున్నాయని, రాష్ట్రంలో ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని కోరారు. ఇప్పటికైనా 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులతోపాటు 2004 సెప్టెంబరుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మంత్రివర్గం పునరాలోచించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని, లేదంటే త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే చలో విజయవాడ

- అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా అక్రిడిటేషన్, హెల్త్‌కార్డులు, ఇళ్లస్థలాలతోపాటు దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుంటే జర్నలిస్టులతో చలో విజయవాడ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తామని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించారు. విజయవాడలోని గాంధీనగర్‌లో ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యాన మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఐజెయు జాతీయ ఉపాధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పత్రికా స్వేచ్ఛ పేరుకే తప్ప ఎక్కడా కనిపించడం లేదని, ఇటీవల పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. గతంలో జర్నలిస్టులపై దాడి జరిగితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నడిచేదని, జగన్ మీడియా వచ్చిన తర్వాత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేదని, జర్నలిస్టుల సహకారం లేకుంటే రాజకీయ పార్టీలు వారి అభిప్రాయాలు ప్రజల్లోకి ఎలా వెళ్తాయన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ నాయకులు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల గొంతు నొక్కాలనుకోవడం దుర్మార్గమన్నారు. సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. పాత్రికేయులు, న్యాయవాదులు సామాజిక బాధ్యత నిర్వహించేందుకు ఈ వృత్తిని ఎంచుకుని వస్తారన్నారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు, ఐద్వా ప్రధాన కార్యదర్శి రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరహరశెట్టి నరసింహారావు, బిజెపి నాయకులు లంకా దినకర్, ఐజెయు కార్యదర్శి డి సోమసుందర్, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుజనార్ధన్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి వసంత్ పాల్గొన్నారు.

పాదయాత్రలో లోకేష్, చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు

నెల్లూరులో ప్రవేశించిన యువగళం

- లోకేష్‌కు స్వాగతం పలికిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం మంగళవారం నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది. 124వ రోజు కడప జిల్లా బద్వేలు నుంచి ప్రారంభమై సిద్ధవటం రోడ్, పోరుమామిళ్ల రోడ్, మీదుగా నెల్లూరు మర్రిపాడు సమీపంలోని కదిరి నాయుడు పల్లి వరకు సాగింది. నెల్లూరు జిల్లాలో లోకేష్‌కు టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసు లరెడ్డి ఆయనకు ఎదురొచ్చి స్వాగతం పలికారు. పది నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో దుత్తలూరు, ఆత్మకూరు మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 124వ రోజున లోకేష్ 14 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. రాత్రికి పడమటినాయుడుపల్లిలో బస చేశారు.

ఎస్‌సి, ఎస్‌టి పథకాల రద్దుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధికారంలోకి వచ్చాక ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన పలు పథకాలను రద్దు చేసినట్లు ప్రచారం జరుగుతోందని, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో రూ.వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు, బ్యాంక్ లింకేజీ రుణాలు, భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహాలకు ఇచ్చే ప్రోత్సాహకాలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి నిధులతో రుణాలు, అంబేద్కర్ విదేశీ విద్యాపథకం, ఉద్యోగుల స్టడీ లీవ్ పూర్వస్థితి, ఎపి స్టడి సర్కిల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బుక్ బ్యాంక్ పథకం, దళిత, గిరిజనులకు చెందిన 11 వేల ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం తీసుకోవడం, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, స్టాండప్ ఇండియా ద్వారా రుణాలిచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ద్వారా కన్వీనర్ కోటాకు మినహాయించి అన్నింటికీ స్కాలర్‌షిప్‌లను నిలిపివేయడం, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలు, కారుణ్య నియామకాలను భర్తీ చేయడం, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వడం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 60 కార్పొరేషన్ల ద్వారా ఒక్క లోను కూడా మంజూరు చేయకపోవడం, ఎస్‌సి కమిషన్‌కు రిటైర్డు న్యాయమూర్తిని ప్రకటించకపోవడం, పిల్లలకు విద్యను దూరం చేయడానికే సర్క్యులర్ 172 జారీ చేయడం, మెడికల్ సీట్ల భర్తీలో రిజర్వేషన్లు వర్తింపజేయక పోవడం, నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలకు రుణాలు మంజూరు చేయకపోవడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ స్కీమ్‌ను అమలు చేయకపోవడం, ఔట్‌సోర్సింగ్, శానిటరీ వర్కర్స్‌కు వేతనాలు పెంచకపోవడం, ఇళ్ల నిర్మాణంలో రూ.50 వేల అదనపు సహాయాన్ని నిలిపేయడం, పెరిగిన రిజర్వేషన్లు ఎస్‌సిలకు 18 శాతం, ఎస్‌టిలకు 7 శాతం పెంపును ఖరారు చేయకపోవడం వంటి అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పేలా శ్వేతపత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గిడ్డంగుల డిమాండ్‌లో ఏడు శాతం తగ్గుదల

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో హైదరాబాద్‌లో 51 లక్షల చదరపు అడుగుల వేర్‌హౌసింగ్ (గిడ్డంగుల) లావాదేవీలు నమోదయ్యాయని ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. 2021-22లో 54 లక్షల చదరపు అడుగులతో పోలిస్తే 7 శాతం తగ్గుదల చోటు చేసుకుందని తెలిపింది. ఇండియా వేర్‌హౌసింగ్ మార్కెట్ రిపోర్ట్- 2023 పేరుతో నైట్ ఫ్రాంక్ మంగళవారం నివేదికను వెల్లడించింది. "ప్రస్తుత విశ్లేషణ కాలంలో లావాదేవీ పరిమాణాలలో స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ, అవి 2022 ఆర్థిక సంవత్సరం మినహా అంతక్రితం కాలం కంటే ఎక్కువగా ఉన్నాయి. 3పిఎల్, ఇ-కామర్స్ సంస్థల నుంచి లావాదేవీలు తాత్కాలికంగా మందగించడమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణం. కానీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రజాధారణ, లాస్ట్ మైల్ డెలివరీ యొక్క అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఇది దీర్ఘకాలిక డిమాండ్ అవకాశాలను ప్రభావితం చేయదు." అని నైట్‌ఫ్రాంక్ తెలిపింది.

గంపలగూడెం, చీమలపాడు వంతెన నిర్మించాలి

- సిఎంకు మధు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గంపలగూడెం, చీమలపాడు వంతెన నిర్మించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, సిపిఎం నాయకులు పి మధు మంగళవారం సిఎంకు లేఖ రాశారు. అనంతరం ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. 2018లో వరదల్లో వంతెన కొట్టుకుపోయిందని, దీనివల్ల ఆ గ్రామస్తులు 20 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తోందని తెలిపారు. మార్చి 19న తిరువూరు సభలో రూ.26 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని ప్రకటించారని స్థానికులు తెలిపినట్లు లేఖలో పేర్కొన్నారు. చేసిన వాగ్దానం ప్రకారం పనులు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం వాగ్దానం చేసి అమలు చేయలేదని గుర్తు చేశారు. గంపలగూడెం మండలంలో వాణిజ్య పంటలు పండించే రైతులకు ఇది అత్యవసరమని లేఖలో పేర్కొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా 18న రాష్ట్ర సదస్సు

- వామపక్ష పార్టీల నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో దొడ్డిదారిన ప్రజల కళ్లుగప్పి విద్యుత్ వినియోగదారులపై పెద్దఎత్తున భారాలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసించాలని 10 వామపక్ష పార్టీలు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చాయి. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఈ నెల 18న విజయవాడలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని నిర్ణయించాయి. సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించాయి. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జల్లి విల్సన్, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు పి ప్రసాద్, పోలారి సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, రామ్‌దేవ్, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, ఖాదర్ బాషా, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు రామకృష్ణ, ఎస్‌యుసిఐసి నాయకులు సుధీర్ పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొనలేకపోయిన ఆర్ఎస్‌పి, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలు సమావేశం తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటించాయి. సమావేశం తొలుత ఇటీవల మరణించిన ప్రముఖ రచయిత, కవి కేతు విశ్వనాథరెడ్డికి, రైలు ప్రమాదంలో మరణించిన వందలాది మంది ప్రజలకు సంతాపం ప్రకటించింది.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ యత్నాలు విరమించుకోవాలి

విద్యుత్ ఛార్జీల పెంపుదలతోపాటు విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సమావేశం తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తుంటే ఏమాత్రం లెక్కజేయకుండా విశాఖ ఉక్కుకు చెందిన 25 ఎకరాల్లో 588 క్వార్టర్స్, 84 ఇళ్లను అమ్మకానికి పెడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని, ఈ ఆలోచనను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు ఇవ్వడంతోపాటు వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించింది.

భద్రంగానే మెడికల్ రికార్డులు

- హైకోర్టుకు తెలిపిన జిజిహెచ్

ప్రజాశక్తి-అమరావతి

నర్సాపురం ఎంపి రఘురామ కృష్ణరాజుకు గుంటూరు జనరల్ ఆస్పత్రి (జిజిహెచ్)లో నిర్వహించిన మెడికల్ టెస్టుల రిపోర్టులు భద్రంగానే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ హైకోర్టుకు తెలియజేశారు. ఈ వివరాలను నమోదు చేసుకున్న హైకోర్టు, ఎంపి దాఖలు చేసిన పిటిషన్‌పై వివరాలు అందజేయాలని ఆస్పత్రిని ఆదేశించింది. ఒక కేసులో సిఐడి అరెస్టు చేశాక తనను కొట్టారని, కోర్టు ఆదేశాల తర్వాత తనకు జిజిహెచ్‌లో నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికలను ధ్వంసం చేస్తే కీలక సాక్ష్యాధారాలు లేకుండాపోతా యంటూ ఎంపి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ.. 1980 నుంచి మెడికల్ రిపోర్టులు భద్రంగా ఉన్నాయని చెప్పారు. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

చించినాడలో మళ్లీ ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించారు. కర్కశంగా దాడి చేశారు. దీంతో, పలువురికి గాయాల య్యాయి. ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ తలకు బలమైన గాయం కావడంతో ఆమె స్పృహ కోల్పోయారు. వెంటనే ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి సిపిఎం నాయకులు తరలించారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వేరే మార్గంలో పెనుమంట్ర మండలం మార్టేరు మీదుగా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మట్టి మాఫియాకి అడ్డొస్తే దళితుల తలలు పగల కొడతారా?

మట్టి మాఫియాకు అడ్డొస్తే దళితుల తలలు పగలగొడతారా? అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చించినాడ గ్రామంలో పెరుగులంక భూముల సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగిన దళిత, బలహీనవర్గాల సంఘీభావ బహిరంగ సభలో, అరెస్టు అనంతరం తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. పెరుగులంక భూముల్లో మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దళితులపై, పేదలపై పోలీసులతో అమానుషంగా దాడి చేయించడం, తలలు పగలగొట్టడం వైసిపి నాయకులకు తగదన్నారు. ఈ నాయకులు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ తమది దళిత ప్రభుత్వమని చెబుతున్నారని, ఆచరణలో మాత్రం వారిపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. చించినాడ దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రసాదరాజు, కౌరు శ్రీనివాస్‌లను అరెస్టు చేసే దమ్ము డిఎస్‌పికి ఉందా?

జగనన్న కాలనీకి మట్టిని తోలుతున్నామని మోసపూరిత మాటలు చెప్పిన నరసాపురం ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు, ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్ మట్టిని అమ్ముకుంటూ అడ్డంగా దొరికారని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు విమర్శించారు. నరసాపురం డిఎస్‌పికి దమ్ముంటే వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల మట్టిని అక్రమంగా ఎలా అమ్ముకుంటున్నారో సాక్ష్యాధారాలను పోలీసులకు అందజేసినప్పటికీ నిందితులపై ఏ విధమైన కేసులూ పెట్టకుండా అమాయకులైన క్లీనర్లు, డ్రైవర్లపై కేసులు పెట్టారని విమర్శించారు. దళితులకు రక్షణగా వచ్చిన తమను పదేపదే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. దళిత భూముల రక్షణ కోసం ఎన్ని కేసులకైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సంఘీభావ సభలో మాజీ మంత్రి కొండ్రు మురళీ, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు లంక కృష్ణమూర్తి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దేవ రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు భారం చినబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తదిరులు పాల్గొన్నారు,

అక్రమ అరెస్టులకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండన

చించినాడలో ప్రశాంతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనను పోలీసులు అడ్డుకొని అరెస్టులకు పాల్పడడాన్ని, దౌర్జన్యానికి పాల్పడడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, 40 సంవత్సరాల నుండి దళితుల సాగు భూముల్లో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అండతో అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఈ తవ్వకాల వల్ల పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం వారి గోడును పెడచెవిన పెట్టిందని పేర్కొంది.

4 వారాలకు మించి ఖాళీలు ఉండకూడదు

(మొదటి పేజీ తరువాయి)

ఎనీమియాను నివారించే కార్యక్రమంపై సిఎం సమీక్షించారు. ఈ నెలలోనే అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలో పరీక్షలు ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఓరల్ హెల్త్‌లో భాగంగా సిఎం ఆదేశాల మేరకు ప్రతి నెలా దంత వైద్యులు, పిహెచ్‌సిలను సందర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సిఎంకు వివరించారు. అనంతరం మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలపై సిఎం సమీక్షించారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కొత్త మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమవుతాయని, పాడేరు, పులివెందుల, ఆదోని కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, మిగిలిన కాలేజీల్లో కూడా పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమీక్షలో వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ స్పెషల్ సిఎస్ ఎమ్‌టి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు జె నివాస్, ఆరోగ్యశ్రీ సిఇఒ ఎంఎన్ హరీందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి వ్యాఖ్యలు తగవు

- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి డ్రైవర్లను, కండక్టర్లను డీజిల్ దొంగతనం చేసే అవినీతిపరులంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు తగవని ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ సుందరయ్య, అయ్యపరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలనే అంశంపై మాట్లాడే సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడారని పేర్కొన్నారు. ఆర్‌టిసిలో విద్యుత్ బస్సులను ప్రవేశపెడితే అవినీతి వుండదని, డ్రైవర్లను, కండక్టర్లను అవినీతి పరులుగా ముద్రవేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి అవాస్తవ పూరితమైన ప్రకటనను ఆర్‌టిసి ఉద్యోగులంతా తీవ్రంగా ఖండించాలని కోరారు.

తిరుమలలో పెరిగిన యాత్రికుల రద్దీ

- దర్శనానికి 24 గంటలు
- 31 కంపార్ట్‌మెంట్లలో నిండిన యాత్రికులు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో యాత్రికుల సంఖ్య పెరగడంతో స్వామివారి హుండీ ఆదాయం పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో 31 కంపార్ట్‌మెంట్లు నిండిపోగా టోకెన్లు లేని యాత్రికులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. సోమవారం స్వామివారిని 79,087 మంది యాత్రికులు దర్శించుకోగా 35,640 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. యాత్రికులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.41 కోట్లు వచ్చిందని వివరించారు. లోక శ్రేయస్సు కోరుతూ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని మైదానంలో జూన్ 29 నుంచి జూలై 5వ తేదీ వరకు శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదా భార్గవి తెలిపారు. తిరుపతిలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆమె కోరారు. దాదాపు 30 నుంచి 35 మంది రుత్వికులు చత్రుర్వేద హవనం నిర్వహణలో పాల్గొంటారని చెప్పారు. హోమ నిర్వహణకు అవసరమయ్యే ద్రవ్యాలు ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వేదిక నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గార్డెన్ విభాగం పుష్పాలంకరణలు, విద్యుత్ విభాగం విద్యుత్ అలంకరణలు ఆకట్టుకునేలా ఉండాలని ఆదేశించారు.

మోడీ విధానాలకు నిరసనగా

జులై 18న ఢిల్లీలో జాతీయ సదస్సు

- సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విద్యుత్ రంగాలను ప్రయివేటీకరణ పేరుతో అమ్మకానికి సిద్ధపడిన మోడీ ప్రభుత్వంపై నిరసిస్తూ జూలై 18వ తేదీన ఢిల్లీలోని హరి కిషన్‌సింగ్ సూర్జిత్ భవన్‌లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత ప్రకటించారు. తిరుపతిలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జులై 18 తర్వాత దేశవ్యాప్తంగా దశల వారీ ప్రచార కార్యక్రమాలను చేపట్టి ఆగస్టు తొమ్మిది నుంచి 14వ తేదీ వరకు దేశంలోని అన్ని జిల్లాలలో కనీసంగా రెండు రోజుల నుంచి వారం రోజుల వరకు ధర్నాల నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం జయప్రదం కోసం వివిధ జాతీయ కార్మిక సంఘాలను సంప్రదిస్తున్నామని తెలిపారు. దేశంలో మతం పేరుతో ఉద్రిక్తతలను రెచ్చగొట్టి దాని నుంచి లబ్ధి పొందాలనుకున్న బిజెపి ప్రయత్నాలు విఫలమవుతున్నాయని, తాజాగా కర్ణాటక ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. బిజెపి విధానాలను అడ్డుకోకుంటే ప్రభుత్వ రంగం దేశంలో అదృశ్యమవుతుందని హెచ్చరించారు. అన్ని స్థాయిలలోని కార్మికులు, కష్టజీవులు ఒక్కటై ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ద్రోహం చేసిందని విమర్శించారు.

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తాననిఎన్నికలకు ముందు చెప్పి ఇప్పుడు కుంటిసాకులు చెబుతున్నారని, వేతనాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, చట్టాల స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తిరుపతి దేవస్థానంలో అటవీ కార్మికులు 950 రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యలన్నింటిపై జూన్ 18వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయిలో సదస్సును నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

తక్షణం సిఎం జగన్మోహన్‌రెడ్డి కార్మిక సమస్యలపై చర్చించటానికి అఖిలపక్ష కార్మిక సంఘాలను పిలవాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 14న ప్రపంచ రక్తదాన దినాన్ని పురస్కరించుకొని అన్ని జిల్లాల్లో సిఐటియు కార్యకర్తలు రక్తదానం చేస్తారని తెలిపారు. జూన్, జులైలలో శ్రామిక మహిళా సమస్యలపై అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో గుంటూరు, నరసరావుపేటలలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి జులై 10న అన్ని కలెక్టరేట్ల వద్ద జరిగే అంగన్‌వాడీల ధర్నాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ప్రకటించారు.

ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

బాచుపల్లి నారాయణ కళాశాలలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వంశిత ఫైల్ ఫోటో

కాలేజీలో చేరిన వారం రోజులకే ఇంటర్ విద్యార్థిని అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు, తోటి విద్యార్థుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన రాగుల వంశిత (16) వారం రోజుల క్రితం బాచుపల్లిలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసిలో చేరారు. కళాశాల హాస్టల్‌లోనే ఆమె ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం క్లాసుకు వెళ్లిన వంశిత ఆరోగ్యం బాగోలేదని, విశ్రాంతి తీసుకుంటానని టీచర్ అనుమతి తీసుకొని బయటకు వచ్చారు. అనంతరం హాస్టల్ పైఅంతస్తు నుండి పడి ఆమె మృతి చెందారు. కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. విద్యార్థిని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. వంశిత బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారా? లేక పడిపోయిందా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కళాశాల ముందు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా

కళాశాలకు చేరుకున్న వంశిత తల్లిదండ్రులు తమ కుమార్తె మృతి పట్ల అనుమానం వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కళాశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. నారాయణ కళాశాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థి నాయకుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

నేటి నుంచి వారాహి యాత్ర

- కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పవన్ పర్యటన

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వారాహి యాత్రకు రంగం సిద్ధమైంది. జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ఎనిమిది నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఆరు బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. మంగళవారం రాత్రికే వారాహి వాహనం అన్నవరం చేరుకుంది. బుధవారం కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరంలోని సత్యదేవుని పవన్‌కల్యాణ్ దర్శించుకుంటారు. అనంతరం వారాహి యాత్రకు శ్రీకారం చుడతారు. తొలిరోజు ప్రత్తిపాడు మండలం కత్తిపూడి సెంటర్‌లో నిర్వహించే బహిరంగ సభలో ఆయన మాట్లాడనున్నారు. వారాహి యాత్ర ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లో సాగనుంది. ఈ నెల 22న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా మలికిపురంలో బహిరంగ సభ అనంతరం యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ రెండు జిల్లాల్లో పవన్ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను నాయకులు ఇప్పటికే పూర్తి చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

టాటా మోటార్స్ నుంచి అల్ట్రోజ్ ఐసిఎన్‌జి

హైదరాబాద్ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ కొత్తగా అల్ట్రోజ్ ఐసిఎన్‌జిని విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఎపి, టిఎస్ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ రీజినల్ మేనేజర్ గోపిక్రిష్ణ గోపు, బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ రవీంద్రా జైన్ లాంచనంగా ఆవిష్కరించారు. ఎక్స్‌షోరూం వద్ద దీని ధరను రూ.7.55 లక్షలుగా నిర్ణయించింది. ట్విన్ సిలిండర్ సిఎన్‌జి టెక్నలాజీతో ఈ కారును అభివృద్ధి చేశామని గోపిక్రిష్ణ తెలిపారు. ఇందులో 1.2 లీటర్ రెవొట్రోన్ ఇంజిన్‌ను ఉపయోగించినట్లు పేర్కొన్నారు.

రిజిష్టర్డు ఆఫీసు:
601 & 602, పెనిన్సులా బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్-ఎ, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013.

డిసిబి బ్యాంక్

బహిరంగ ప్రకటన

బంగారం ఆభరణాల వేలం మరియు ఆహ్వాన ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు **డిసిబి బ్యాంక్ లిమిటెడ్ (డిసిబి బ్యాంక్)**తో తాకట్టుబడిన బంగారు ఆభరణాల పై **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** నుండి వారిచేత పొందిన సదుపాయాలలో పూర్తి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీచేయబడినవి. వారు పూర్తి బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినందున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు మేము నిర్ణయించాము. **డిసిబి బ్యాంక్ లిమిటెడ్** ఏదేని ముందస్తు నోటీసుల ఇవ్వకుండానే ఖాతాలు తొలగించు/ వేలం తేదీలు మార్చుటకు అధికారాలు కలిగియున్నారు. వేలం అనునది **22.06.2023 & 23.06.2023**న మ॥ **12:0గం.ల** నుండి మ॥ **03:00గం.ల** వరకు **https://gold.samil.in** ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది.

క్ర. సం.	కస్టమర్ ఐడి	కస్టమర్ పేరు	లొకేషన్/ ప్రదేశం
1	102889472	ఎదిడ లోవ గణేష్ కుమార్	అనకాపల్లి
2	103620688	కొనతాల హేమ లత	అనకాపల్లి
3	103298678	మెట్టుల నూకరత్నం	అనకాపల్లి
4	101500179	తమలంపూడి వీర వెంకట	అనకాపల్లి
5	102814681	దరపనేని సుధాకర్	గుంటూరు
6	102827930	షేక్ షాహెనాజ్ బేగం	గుంటూరు
7	102804139	షేక్ నాగిన్ బాషా	గుంటూరు
8	102824470	శ్రీనివాస్ కుమార్ దండుబోయిన	కాకినాడ
9	102801159	చేబ్రోలు రవి కిరణ్	కాకినాడ
10	104179694	బింగి సాయికుమార్	మేడ్చల్
11	101678653	మేకతోటి అనిల్ కుమార్	నల్లపాడు
12	101289876	జెట్టి పీరయ్య	నల్లపాడు
13	101224303	షేక్ సంధాని	నల్లపాడు
14	101875657	సందీప్ కుర్మి	పాయకరావుపేట
15	102761384	ద్వారంపుడి నాగిరెడ్డి	రాజమండ్రి
16	103764524	కోలబత్తుల దుర్గాదేవి	రాజమండ్రి
17	102852397	కొచ్చెర్ల రామకృష్ణ స్వా	రాజమండ్రి
18	102798346	ఉందుర్తి లావణ్య కృష్ణ	రాజమండ్రి
19	103499292	అడబాల జానకి లక్ష్మి	రాజమండ్రి
20	103614681	పల్లికిల ప్రశాంత్ కుమార్	రాజమండ్రి
21	103628717	వాసిరెడ్డి శ్రీనివాస్	రాజమండ్రి
22	102871646	గగ్గర అమరేంద్ర భార్గవ్	రాజమండ్రి
23	102912695	మొగ్గ శ్రీను	రాజమండ్రి
24	101985110	షేక్ రజీనా	విజయవాడ
25	102809219	కోళ్ల దుర్గాప్రసాద్	విజయవాడ
26	102886042	బోయిన హేమంత్	విజయవాడ
27	100969385	మెండు జి. గణేష్	విజయవాడ
28	103013016	కర్నాటి వెంకట రమణ	విజయవాడ
29	104527774	ఇంటి ఆషా కిరణ్	విశాఖపట్నం
30	102238984	విజయ్	విశాఖపట్నం
31	104971660	చుక్క రాజు	విశాఖపట్నం
32	101574530	కొతారి శ్రీను	విశాఖపట్నం

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుదారులకు షెడ్యూల్డు వేలం తేదికి ముందు వడ్డీ& చార్జీలన్నింటి తో, పూర్తి మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా తుది ప్రకటన మరియు చివరి అవకాశం ఇవ్వడమైనది, విఫలం చెందిన ఏదైతే ఆభరణాల వేలం నిర్వహించబడుతుంది. షెడ్యూలు వేలం తేదిన గరిష్ఠ బిడ్డరుదారుకి ఐటెంల వేలం నిర్వహించని పిమ్మట, తదుపరి నోటీసు లేకుండా ఏదేని ఇతర తేదీన వేలం నిర్వహించబడుతుంది. వేలంలో పాల్గొనుట మరియు బిడ్స్ ఆమోదించుట అనునది డిసిబి బ్యాంక్ యొక్క పూర్తి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

దయచేసి గమనించండి: వేలం అనునది **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఉంటుంది మరియు ఆభరణాలు లేదా వాటి వేలంకు సంబంధించిన ఏవేని క్లెయింలు, వివాదాలు, అభ్యంతరాలు కొరకు ఏ విధంగానూ డిసిబి బ్యాంక్ బాధ్యులు కారు. వేలంలలో పాల్గొనుట కొరకు వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు బిడ్డరుదారులు **https://gold.samil.in** ను దర్శించవచ్చును.

తేది: 14.06.2023

సం/-అధీకృత అధికారి,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

1 నుంచి 'టేక్ హోం రేషన్'

- బాలింతలు, గర్భిణుల ఇళ్లకే సరుకులు
- లక్ష్యానికి తూట్లు పొడిచేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

సరుకులను అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మహిళా, శిశుసంక్షేమ శాఖకు ఏటా నిధులను తగ్గిస్తోన్న కేంద్ర ప్రభుత్వం, అందుకనుగుణంగా ఖర్చులనూ తగ్గించుకునే మార్గాలను అన్వేషిస్తోంది. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలకు ఇళ్లకే రేషన్ అందించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు వారు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి చిన్నారులతోపాటు భోజనం చేస్తున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి వండిన ఆహార పదార్థాలకు బదులుగా సరుకులనే అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా కోట్లాది రూపాయల ఖర్చును తగ్గించుకోవాలని చూస్తోంది. ఆహార పదార్థాల తయారీ భారం, ఖర్చు బాలింతలు, గర్భిణులపై పడనుంది. వీరిలో పౌష్టికార సమస్య పరిష్కారానికి తీసుకొచ్చిన ఈ పథకం కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో నీరుగారనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 257 సమగ్ర శిశుసంక్షేమ అభివృద్ధి (ఐసిడిఎస్) ప్రాజెక్టులు, 55,607 అంగన్‌వాడీ కేంద్రాలు, 48,770 ప్రధాన కేంద్రాలు, 6,837 మినీ సెంటర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 32.91 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. వారిలో ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు 15.67 లక్షల మంది, మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 10.09 లక్షల మంది, గర్భిణులు, బాలింతలు కలిపి సుమారు 7.15 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం వీరందరికీ అంగన్‌వాడీ కేంద్రాల్లో వండిన పదార్థాలనే పెడుతున్నారు. వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ కింద గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ 125 గ్రాముల రైస్, 30 గ్రాముల కందిపప్పు, 16 గ్రాముల మంచి నూనె, ఒక గుడ్డు, 250 గ్రాముల పాలు ఇస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో వంద గ్రాముల పాలు, మిగిలినవి గ్రామీణ ప్రాంతాల్లోలాగానే ఇస్తున్నారు. వీటితోపాటు రాగులు, చెక్కీ, బెల్లం అరకేజీ చొప్పున, ఖర్జూరం 500 గ్రాములు, గోధుమ పిండి రెండు కేజీలు తదితర ఐదు రకాల వస్తువులను కిట్ల రూపంలో అందిస్తున్నారు.

రూ.1.49 కోట్ల బడ్జెట్ మిగులు

ఆహార పదార్థాల తయారీకి ప్రభుత్వం కేటగిరీల వారీగా కూరగాయలు, వంట చెరకు, పోపుల బిల్లులు, రవాణా ఛార్జీల కింద డబ్బులు చెల్లిస్తోంది. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలకు కూరగాయల కోసం రూ.3, పోపుల కోసం 75 పైసలు, వంట చెరకు కోసం రూ.1.75, రవాణా ఛార్జీల కింద 27 పైసలు మొత్తం కలిపి ఒక్కొక్కరి కోసం రోజుకు రూ.5.77 వెచ్చిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7.15 లక్షల మందికి వంట కోసం రూ.41,255 ఖర్చవుతోంది. ఈ లెక్కన ఏడాదికి సుమారు రూ.1.49 కోట్లు ఖర్చు పెడుతోంది. కేంద్ర ప్రభుత్వం జులై ఒకటో తేదీ నుంచి అమలు చేయనున్న 'టేక్ హోం రేషన్'లో భాగంగా సరుకులను ఇప్పుడు గర్భిణులు, బాలింతల ఇంటికి తీసుకెళ్లి ఇవ్వనున్నారు. వీటితోవారు ఇంటి వద్ద వంట చేసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల అదనపు ఖర్చు అవడంతోపాటు ప్రయాసకు గురికావాల్సి వస్తుంది. గర్భిణులు, బాలింతలకు సరుకులు ఇస్తే అనుకున్న లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి పెట్టిస్తోంది. కరోనా కాలంలో తప్పనిసరి పరిస్థితుల్లో టేక్ హోం రేషన్ అమలు చేసినా, కోవిడ్ తగ్గుముఖం పట్టిన తర్వాత మళ్లీ అంగన్‌వాడీ కేంద్రాలలోనే వండి పెడుతున్నారు. ఇప్పుడు ఈ విధానాన్ని మార్చడం వల్ల భార్యాభర్తలు ఇద్దరే ఉన్న చోట వంట చేసుకోవడం గర్భిణులకు, బాలింతలకు కష్టంగా మారనుంది. అత్తామామ ఇతర కుటుంబ సభ్యులుంటే, ఇచ్చిన సరుకులు ఎంతవరకు వీరికే ఉపయోగపడతాయన్నది సందేహమే.



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఉద్యోగ భద్రత కల్పించాలి

మున్సిపల్ కార్మికుల నిరసన ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన హామీలు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా జనార్ధన్ రెడ్డి కాలనీలో మంగళవారం 53, 54 డివిజన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ హామీని అమలు చేయకుండా నమ్మక ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చట్ట ప్రకారం ఇవ్వాల్సిన సెలవులు అమలు కావడం లేదని, పిఎఫ్, ఇఎస్ఐ బెనిఫిట్స్ అందడం లేదని అన్నారు. కార్మికులపై తీవ్ర వేధింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం ప్రసాద్, నాయకులు నక్క వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, బక్క ఏసు , శైలజ, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల బటన్ నొక్కండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పేషీలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని మంత్రి పేషీకి తాళం వేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. తక్షణం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల బటన్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నొక్కాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి వేణుగోపాల కృష్ణ పేషీలోని సిబ్బందికి గత డిసెంబరు నుంచి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సిబ్బందికి దిక్కుతోచక సోమవారం మంత్రి పేషీకి తాళం వేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఇలాగే వుందని, తక్షణం వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు పద్ధతిలోకి తీసుకోవాలని లేఖ

రాష్ట్రంలోని ఎపి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టళ్లలో సమగ్ర శిక్ష పరిధిలో వార్డెన్‌లుగా పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలోకి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఎం జగన్‌కు లేఖ రాశారు. బిఇడి, పిజి చేసిన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్రంలోని 134 హాస్టళ్లలో గత నాలుగేళ్లుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నారని తెలిపారు. మోడల్ స్కూళ్లలో పనిచేసే సిబ్బంది అందరినీ కాంట్రాక్టు పద్ధతిలోకి తీసుకోవాలని కోరారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73712667	శ్రీకాంత్ నేలకుధిటి	16-09-2022	80236	0189-గుంటూరు	21-06-2023 3.30 PM
2	73469154	తిన్నలూరి హరికృష్ణ	31-03-2022	46500	0189-గుంటూరు	21-06-2023 3.30 PM
3	73272957	ఆంజనేయులు ఎడిగ	13-10-2021	157000	0473-నెల్లూరు	21-06-2023 3.30 PM
4	73586587	వేమిరెడ్డి విష్ణువర్ధన్	27-06-2022	85000	0473-నెల్లూరు	21-06-2023 3.30 PM
5	73188086	డక్కా సునీల్	19-08-2021	75000	0473-నెల్లూరు	21-06-2023 3.30 PM
6	73205161	రుక్మిణి కోడూరి	31-08-2021	73000	0473-నెల్లూరు	21-06-2023 3.30 PM
7	72952022	అవ్వారు పూర్ణచంద్రరావు	06-03-2021	53000	0473-నెల్లూరు	21-06-2023 3.30 PM
8	73185354	మల్కీ షామపర్వీన్	18-08-2021	232000	0705-అనంతపూర్	21-06-2023 3.30 PM
9	457764334	బీరే సురేంద్ర	06-04-2023	42000	0705-అనంతపూర్	21-06-2023 3.30 PM
10	73418721	కురగానపల్లి మహమ్మద్ షరీఫ్	16-02-2022	22000	0705-అనంతపూర్	21-06-2023 3.30 PM
11	73446828	వేముల చిదంబరగౌడ్	11-03-2022	85000	0995-నంధ్యాల	21-06-2023 3.30 PM
12	73212216	సుధీర్ మండపాటి	03-09-2021	53000	1033-చిన్నమిరం	21-06-2023 3.30 PM
13	73457885	కొత్తకోట నరేష్	22-03-2022	68000	1034-నరసరావుపేట	22-06-2023 3.30 PM
14	73542255	దాసరి నరసింహారావు	26-05-2022	115000	1624-పిడుగురాళ్ళ	22-06-2023 3.30 PM
15	73465783	వెంకన్నబాబు దీవళ్ల	29-03-2022	16500	1624-పిడుగురాళ్ళ	22-06-2023 3.30 PM
16	73361854	షేక్ దాదాకలందర్	27-12-2021	201000	2025-రాయదుర్గం	22-06-2023 3.30 PM
17	73872675	ఎం నాగరాజు	16-12-2022	85000	2025-రాయదుర్గం	22-06-2023 3.30 PM
18	73254371	దూదేకుల మునిబాషా	29-09-2021	333000	2259-మాచెర్ల	23-06-2023 3.30 PM
19	73262370	పఠాన్ నాగూర్ ఖాన్	05-10-2021	230000	2259-మాచెర్ల	23-06-2023 3.30 PM
20	73274037	పఠాన్ నాగూర్ ఖాన్	13-10-2021	75000	2259-మాచెర్ల	23-06-2023 3.30 PM
21	73779945	కమలాపురం చిన్న ఒబయ్య	29-10-2022	65000	2275-బద్వేల్	22-06-2023 3.30 PM
22	73032735	గోగుల విజయమ్మ	07-05-2021	50000	2275-బద్వేల్	22-06-2023 3.30 PM
23	73392065	టి శ్రీధర్	24-01-2022	101000	2280-కళ్యాణదుర్గ్	23-06-2023 3.30 PM
24	73298367	యండమూరి రాజేష్	01-11-2021	62500	2383-పాలకొల్లు	21-06-2023 3.30 PM
25	73807149	ఎ బాలాజీ	14-11-2022	62000	2384-పుత్తూరు	23-06-2023 3.30 PM
26	73765417	కె వి నరసింహారెడ్డి	18-10-2022	69000	2392-చీరాల	23-06-2023 3.30 PM
27	73084417	కిలారి విక్రమ్	18-06-2021	46000	2397-సత్తెనపల్లి	26-06-2023 3.30 PM
28	73258820	తుపాకుల నాగేశ్వరరావు	01-10-2021	40000	2397-సత్తెనపల్లి	26-06-2023 3.30 PM
29	73603297	వి శశికుమార్	07-07-2022	171000	2435-మదనపల్లి	23-06-2023 3.30 PM
30	73115410	ఉప్పుమాగులూరు శారద	07-07-2021	167000	2437-చిలకలూరిపేట	26-06-2023 3.30 PM
31	73319639	తోకల దేవేంద్ర	22-11-2021	69000	2703-KT రోడ్డు-తిరుపతి	23-06-2023 3.30 PM
32	73862728	శ్రీహరి కృష్ణ కమనూరి	12-12-2022	37500	2703-KT రోడ్డు-తిరుపతి	23-06-2023 3.30 PM
33	73291359	పులి అంజిరెడ్డి	27-10-2021	114500	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-06-2023 3.30 PM
34	73379120	జంపని గోపి	11-01-2022	70000	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-06-2023 3.30 PM
35	73733513	వర మంగ తాయారు	29-09-2022	125000	2948-నర్సీపట్నం	21-06-2023 3.30 PM
36	73957688	మాకినీడు నాగవిజయ భాస్కరరావు	27-01-2023	73000	2974-కొవ్వూరు	22-06-2023 3.30 PM
37	73404825	పాలం శంకర్ రెడ్డి	03-02-2022	230000	3297-అద్దంకి	26-06-2023 3.30 PM
38	74051747	కలిసెట్టి శ్రీనివాసు	13-03-2023	47000	4909-కంచరపాలెం-104 ఏరియా	22-06-2023 3.30 PM
39	73943452	గోగుల జగన్మోహన్	19-01-2023	60000	5886-ధర్మవరం	21-06-2023 3.30 PM
40	73970913	భమిడిపాటి కామేశ్వర విద్యారణ్య	03-02-2023	90000	6009-విజయనగరం బజార్	21-06-2023 3.30 PM
41	73782722	గొర్రెల వెంకటరావు	31-10-2022	89000	7452-అత్తిలి	23-06-2023 3.30 PM
42	73774671	తాళ్ళూరి పవన్ కుమార్	28-10-2022	39000	7938-HB కాలనీ-భీమవరం	21-06-2023 3.30 PM
43	73787676	రత్నాకర్ వేముల	03-11-2022	55000	9605-భవానీపురం -విజయవాడ	21-06-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-06-2023

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

డిజిటల్ అభద్రత!

డిజిటల్ ఇండియా అంటూ ప్రధాని నుంచి కిందిస్థాయి నేతల వరకూ ఇచ్చే నినాదాల్లోని డొల్లతనాన్ని కోవిన్ పోర్టల్‌లో వ్యక్తిగత డేటా చౌర్యం మరోసారి ఎత్తిచూపింది. కనీసం 110 కోట్ల మంది వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేసిన కోవిన్ పోర్టల్‌కే భద్రత కల్పించలేని కేంద్రం డిజిటల్ ఇండియా ఎలా సాధిస్తుంది? మనదేశం వేగంగా డిజిటలైజ్ అవుతోంది. కోవిడ్ వ్యాక్సినేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరి పేరు, జండర్, పుట్టిన తేదీ, టీకా తేదీ, స్థలం, ఆధార్‌కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్టు, ఓటర్ ఐడి తదితర సమాచారం కోవిన్ పోర్టల్‌లో నమోదైంది. దేశ జనాభాలో అత్యధికుల నుంచి సేకరిస్తున్న ఈ సమాచారానికి భద్రత కల్పించగలరా? అని అప్పట్లోనే నిపుణులు ప్రశ్నించారు. కోవిడ్-19 నిర్వహణ కోసం ఆరోగ్య సేతు యాప్‌ను తప్పనిసరి చేయాలన్న కేంద్రం నిర్ణయంపై ఏడాది క్రితం సాంకేతిక నిపుణుడు ఒకరు కర్ణాటక హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ప్రజల సమాచారం భద్రతకు కేంద్రం భరోసా ఇవ్వగలదా? అని ఆయనతోపాటు పలువురు ప్రశ్నించారు. ఆ సందేహాలు నిజమని టెలిగ్రామ్‌లో hakylearnలో కోవిన్ సమాచారం తాజా లీక్ స్పష్టం చేసింది. కేంద్రం ఎప్పటిమాదిరిగానే వాటిని ఖండించింది. కోవిన్ పోర్టల్‌లో డేటా ఉల్లంఘన జరిగిందా? లేదా? అనే ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు సైతం ఆరోజు అధికారులెవరూ అందుబాట్లో లేకపోవడం గమనార్హం. అంతా బాగానే ఉందంటూ ప్రకటనలు మాత్రమే విడుదలయ్యాయి. అంతేకాదు ఇప్పటివరకూ ఈ అంశంపై దర్యాప్తు ప్రారంభం కాలేదు. సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కంప్యూటర్ హ్యాకింగ్ గ్రూప్ ది ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) ఎటువంటి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదు. వ్యక్తిగత సమాచారంతోసహా గోప్యతను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా 2017లో సుప్రీంకోర్టు సమర్థించినప్పటికీ, ప్రభుత్వం డేటా రక్షణ బిల్లును నేటికీ ఆమోదించలేదు.

కేంద్రం గొప్పగా చెప్పుకుంటున్న డిజిటల్ ఇండియా మాస్టర్ ప్లాన్‌లలో సైబర్ సెక్యూరిటీ ఆడిట్, ఫోరెన్సిక్ విశ్లేషణ, ప్రాథమిక భద్రతా చర్యలు లేవు. డేటా సేకరణ పెంచాలని కోరుకుంటున్న మోడీ ప్రభుత్వం దానిని రక్షించడానికి ఆసక్తికనపరచకపోవడం ప్రజలందరికీ అతిపెద్ద విపత్తుగా మారబోతోంది. గతంలో ఢిల్లీలోని ఎయిమ్స్‌పై హ్యాకర్లు దాడి చేసి డేటా తస్కరించడం, రూ.200 కోట్లు ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేయడం, భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్)పై పంజా విసిరిన తీరు మన భద్రత పరిస్థితిని తేటతెల్లం చేసింది. ఎయిమ్స్‌లో దేశంలోని ప్రముఖుల సమాచారం నిక్షిప్తమై ఉండటం గమనార్హం. సైబర్ దాడులపై అధ్యయనం చేసే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) క్లౌడ్ ఎస్‌ఇకె నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా దాడులు పెరుగుతున్నాయి. హెల్త్‌కేర్ రంగంలో దాడులకు గురవుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. హెల్త్ కేర్ సమాచారం కోసం హ్యాకర్లు దాడులు చేస్తారని, ఆ సమాచారాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలతోపాటు వైద్య, ఆరోగ్య రంగానికి చెందిన వివిధ కార్పొరేట్ సంస్థలకు భారీ మొత్తాలకు అమ్ముకుంటున్నారని క్లౌడ్ ఎస్‌ఇకె సంస్థ సర్వే వెల్లడించింది.

అమెరికా, చైనా, రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాలు తమ డిజిటల్ వ్యవస్థల భద్రత కోసం ప్రభుత్వ సర్వర్లన్నింటినీ ఒకే పోర్టల్ పరిధిలోకి తీసుకొచ్చి, పటిష్టమైన రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. మనదేశంలో తాత్కాలిక ప్రయోజనాలు మినహా ఆ తరహా ఆవిష్కరణలపై పాలకులు శ్రద్ధ చూపకపోవడంతో పరిస్థితి దిగజారుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే దేశ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టకుండా జరిగే డిజిటలైజేషన్ ప్రక్రియ మొదటికే మోసంగా మారుతుంది. 2021లో కోవిన్ డేటా లీకైనట్టు ఆరోపణలు వచ్చినప్పుడు సిఇఆర్‌టితో దర్యాప్తునకు ఆదేశించింది. ఆ దర్యాప్తు వివరాలు నేటికీ ప్రజలకు అందుబాట్లో లేవు. ఈ మొత్తం వ్యవహారంపై కూలంకుషంగా దర్యాప్తు చేయాలి. భారతీయుల వ్యక్తిగత సమాచార భద్రతలో జరిగిన ఇంత తీవ్ర ఉల్లంఘనకు బాధ్యులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలి. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని పూర్తి భద్రతనిచ్చే సంపూర్ణ రక్షణ వ్యవస్థ సాకారం కావాలి.

మహాత్ముని మాట



ఏ ఆదర్శం లేని వ్యక్తి తెడ్డు లేని పడవ వంటివాడు.
- గాంధీజీ

పరిశోధనలో అమెరికా, ఐరోపాలను వెనక్కు నెట్టిన చైనా!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

ప్రకృతి విజ్ఞానం (నేచురల్ సైన్స్)లో అమెరికాను వెనక్కు నెట్టి చైనా ప్రథమ స్థానానికి వచ్చిందన్నది ఒక నివేదిక. "మేలుకో అమెరికా : నవకల్పన ఉత్పత్తిలో అమెరికాను అధిగమిస్తున్న చైనా" అనే శీర్షికతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఐటిఐఎఫ్) ఒక నివేదికలో హెచ్చరించింది. "చైనా నకిలీ సైన్సు పరిశ్రమ" అంటూ ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక పెద్ద నింద మోపింది. ఇవన్నీ ఇటీవల చైనా గురించి వచ్చిన విశ్లేషణలు, వార్తలకు సంబంధించిన అంశాలు. ప్రకృతి విజ్ఞానంలో చైనా తొలిసారిగా అమెరికాను అధిగమించి ఒకటవ స్థానంలో ఉన్నట్లు నేచర్ ఇండెక్స్ పేర్కొన్నది. అగ్రశ్రేణి పత్రికల్లో 2022 సంవత్సరంలో ప్రచురితమైన పరిశోధనా పత్రాల ఆధారంగా ఈ సూచికను రూపొందించారు. ఎనభై రెండు పత్రికల్లో చైనాకు చెందిన వారు సమర్పించిన పత్రాలు 19,373 కాగా అమెరికా నుంచి వచ్చినవి 17,610 ఉన్నాయి. ఏ దేశానికి చెందిన వారైనా ఏ దేశం నుంచి పత్రాలను సమర్పిస్తే వాటిని ఆ దేశాల ఖాతాలో వేస్తారు. ప్రకృతి విజ్ఞాన పరిశోధనా పత్రాల సమర్పణలో చైనా, అమెరికా, జర్మనీ, బ్రిటన్, జపాన్ మొదటి ఐదు స్థానాల్లో ఉండగా మన దేశం పదవ స్థానంలో ఉంది. భౌతిక, రసాయన శాస్త్ర పరిశోధనల్లో 2021లో చైనా మొదటి స్థానంలో ఉంది. తాజా సమాచారాన్ని పరిశీలించినపుడు భూమి, పర్యావరణ శాస్త్రాలలో కూడా తొలిసారిగా అమెరికాను వెనక్కు నెట్టి చైనా ముందుకు వచ్చింది. గత ఏడాది వివరాలను పరిశీలించినపుడు ప్రపంచ అగ్రశ్రేణి 50 పరిశోధన ఉత్పాదక సంస్థలలో చైనా సైన్సెస్ అకాడమీ ఒకటవదిగా ఉండగా మొత్తం 19 చైనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆ జాబితాలో ఉన్నాయి. 2010 నుంచి జాతీయ సమతూకంలో మార్పు ఉన్నట్లు నేచర్ ఇండెక్సు ప్రకటన పేర్కొన్నది. 2018-2020 సంవత్సరాలలో ఉటంకించిన అగ్రశ్రేణి ఒక శాతం పరిశోధనా పత్రాలలో అమెరికా కంటే చైనావే ఎక్కువగా ఉన్నట్లు సైన్సెస్ మరియు టెక్నాలజీ జపాన్ జాతీయ సంస్థ 2022 నివేదిక పేర్కొన్నది. నిజానికి 2018లోనే మొత్తం పరిశోధనా పత్రాల సమర్పణలో అమెరికా, ఐరోపాను వెనక్కు నెట్టి చైనా ముందుంది.

2018 నుంచి 2020 వరకు ప్రపంచ శాస్త్ర పత్రాలలో 23.4 శాతంతో చైనా అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతానికి జీవ శాస్త్ర రంగంలోనే అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది.అమెరికా ఎన్నో శతాబ్దాలు ముందుండి పరుగులు పెడుతుంటే చైనా ఇటీవలనే నడక ప్రారంభించింది. అందుకే ఇప్పటికీ అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు కొన్ని

పరిశోధన-అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4), భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు.

రంగాలలో ముందున్నాయి. నోబెల్ బహుమతులను కొలబద్దగా తీసుకుంటే 403తో అమెరికా, 137తో బ్రిటన్, 114తో జర్మనీ మొదటి మూడు స్థానాల్లో ఉండగా చైనా తొమ్మిదితో 23వ స్థానంలో ఉంది. 2015లో పశ్చిమ దేశాల సైన్సు పత్రికలలో చైనా పరిశోధనా పత్రాలు కేవలం ఏడున్నర వేలు మాత్రమే ప్రచురణకు నోచుకోగా అమెరికా నుంచి 21 వేల వరకు ఉన్నాయి. 2020 అమెరికా పత్రాలు స్వల్ప తేడాతో స్థిరంగా ఉండగా తరువాత తగ్గటం ప్రారంభమైంది. మరోవైపున అచిర కాలంలోనే చైనా దాన్ని అధిగమించింది. పశ్చిమ దేశాల పరిశోధనా సంస్థలు కొన్ని రంగాలలో తప్పనిసరైతే తప్ప చైనా లేదా మరొక వర్ధమాన దేశంతో సహకరించటం లేదన్నది తెలిసిందే. కొత్తవాటిని కనుగొనటం కాకుండా ఉన్నవాటిని కాపీ కొడుతుందని ఇప్పటికీ చైనా గురించి చెప్పేవారు మనకు కనిపిస్తారు. అదే నిజమైతే మిగిలిన దేశాలకూ అలాంటి అవకాశం ఉన్నట్లే, మరి అవెందుకు ఆ పని చేయటం లేదు ? మన దేశంలో దొంగ డిగ్రీలు, చివరికి పిహెచ్‌డి థీసిస్‌లను కూడా కొనుక్కొని పట్టాలు పొందవచ్చు కనుక అనేక మంది చైనా గురించి జరుగుతున్న ప్రచారాన్ని నమ్మటంలో వింత లేదు.

వాషింగ్టన్ డి.సి కేంద్రంగా పని చేస్తున్న ఐటిఐఎఫ్‌కు చైనా మీద ఎలాంటి ప్రత్యేక అభిమానం ఏమీ ఉండదు, అది అమెరికా లోని ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన నివేదికలో అమెరికా పాలక వర్గానికి ఒక హెచ్చరిక చేసింది. చైనాను ఒక నవకల్పన దేశానికి బదులు అనుకరించేది అని తక్కువగా అంచనా వేస్తే తనకు తానే ఆపద కొనితెచ్చుకున్నట్లు అవుతుందని పేర్కొన్నది. 2020 నాటికి అంతర్జాతీయ పేటెంట్ కుటుంబాల (అమ్మా, నాన్న, పిల్లలు కుటుంబం అన్నట్లే, ఒక పేటెంట్ దానికి అనుబంధంగా పేటెంట్లు ఉండటాన్ని కూడా కుటుంబంగా పరిగణిస్తారు) సంఖ్య అమెరికా కంటే చైనాకు చెందినవి ఐదు రెట్లు ఉన్నట్లు చెప్పింది. నవకల్పనలో అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరించాలని విధాన నిర్ణేతలకు సూచించింది. మేడిన్ చైనా 2025 వ్యూహం ప్రకారం ఆ దేశం ముందుకు పోతున్నదని కూడా చెప్పింది. పరిశోధనా రంగంలో సాధిస్తున్న ప్రగతిని పేర్కొంటూ 2010లో ఐరోపా సమాఖ్య ప్రకటించిన పరిశోధన-అభివృద్ధి రంగంలో పెట్టుబడుల సూచికలో 1,400 కంపెనీలకు గాను 19 చైనా కంపెనీలుండగా 2020 నాటికి 278కి పెరగ్గా ఇదే కాలంలో అమెరికా సంస్థలు 487 నుంచి 449కి తగ్గాయి. సైన్స్, ఇంజనీరింగ్ పరిశోధనా పత్రాలు 2020లో 7,42,000 కాగా అవి అమెరికా కంటే 123.7 శాతం ఎక్కువని ఐటిఐఎఫ్ పేర్కొన్నది. పేటెంట్ల లైసెన్సు ద్వారా వచ్చే రాబడిలో అమెరికా ఎంతో ముందుంది. చైనాకు 2016లో అమెరికాకు వచ్చే రాబడిలో కేవలం రెండు శాతమే రాగా 2020 నాటికి 12 శాతానికి పెరిగిందని ప్రపంచ బ్యాంకు సమాచారం వెల్లడించింది. సూపర్ కంప్యూటర్లలో 2020 నాటికి 500 అగ్రశ్రేణి వ్యవస్థలకు గాను చైనాలో 214 ఉండగా అమెరికా 113 మాత్రమే ఉన్నాయి. పారిశ్రామిక రోబోల వినియోగంలో 2010 అమెరికాతో పోలిస్తే పదికి ఒకటి ఉండగా ఇప్పుడు అమెరికాతో సమంగా ఉన్నాయి. గణనీయ పురోగతి ఉన్నప్పటికీ చైనా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఐటిఐఎఫ్ పేర్కొన్నది.

ఎలక్ట్రిక్ బ్యాటరీలు, హైపర్‌సోనిక్, 5జి, 6జి, నానో స్కేల్ మెటీరియల్స్, సింథటిక్ బయాలజీ వంటి కొన్ని రంగాలలో తిరుగులేనిదిగా ఉన్న చైనా 44 సాంకేతిక పరిజ్ఞానాల్లో 37లో ముందున్నదని ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ అనే మేథో సంస్థ 2022 నివేదికలో పేర్కొన్నది. మిగిలిన ఏడింటిలో అమెరికా ముందున్నట్లు తెలిపింది. ప్రపంచంలోని పది అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలు చైనాలో ఉన్నాయని, అమెరికా కంటే తొమ్మిది రెట్లు పరిశోధనా పత్రాలను అవి రూపొందిస్తున్నట్లు , సీ జిన్‌పింగ్, అంతకు ముందున్న నేతల మార్గదర్శకత్వంలో ఈ కృషి కొనసాగుతున్నదని పేర్కొన్నది. అణ్వాయుధాలను మోసుకుపోగల హైపర్ సోనిక్ క్షిపణులను 2021లో పరీక్షించిన తీరును చూసి అమెరికా గూఢచార సంస్థలు ఆశ్చర్యపడనవసరం లేదని, గడచిన ఐదు సంవత్సరాలలో ప్రపంచంలో పెద్ద ప్రభావం కలిగించే మొత్తం పరిశోధనా పత్రాల్లో 48.49 శాతం ఒక్క చైనా నుంచే ఉన్నట్లు ఆస్ట్రేలియన్ సంస్థ పేర్కొన్నది.

పరిశోధనల్లో వివిధ దేశాల మధ్య సహకారం కొత్తదేమీ కాదు. సహకరించిన వారెవరైనా ఏ దేశానికి చెందిన వారు పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తే దాన్ని ఆ దేశ ఖాతాలో వేస్తారు. చైనా నుంచి వస్తున్న పరిశోధనా పత్రాలు ఇతరుల సహకారంతో సమర్పిస్తున్నవని కొందరు చైనాను తక్కువ చేసి చూపేందుకు చూస్తున్నారు. రెండవది చైనా తమ పరిశోధన అంశాలను తస్కరిస్తున్నారని నిందిస్తున్నారు. మన దేశంతో సహా అనేక దేశాల సంప్రదాయ విజ్ఞానాన్ని అమెరికా, ఐరోపా దేశాలు అపహరించి తమ పేరుతో మేథో సంపత్తి హక్కులు పొందాయి. అందుకు ఒక చక్కటి ఉదాహరణ మన దేశం నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు చెబుతున్న పసుపు మీద అమెరికా పేటెంట్ హక్కు దఖలు పరచుకుంది. దాని మీద మన దేశం చట్టబద్ధమైన పోరాటం చేసి విజయం సాధించింది. ఇలాంటి అవకాశం ఏ దేశానికైనా ఉంది. కొందరు ఆరోపిస్తున్నట్లు చైనా కూడా అలాంటి పని చేస్తే దాన్ని కూడా కోర్టులకు లాగవచ్చు. ఎవరి విజ్ఞానాన్ని వారు పరిరక్షించుకోవచ్చు. విద్యుత్ బల్బును కనుగొన్నది ఎవరని అడిగితే ఠకీమని చెప్పే జవాబు థామస్ ఎడిసన్ అని వస్తుంది. కానీ ఎడిసన్ కంటే ముందే అనేక మంది దాని మీద పరిశోధనలు చేశారు, బల్బులను రూపొందించారు. దాని కొనసాగింపుగా ఎడిసన్ తన పరిశోధనలను జోడించి ఆ బల్బును వాణిజ్యపరంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించిన క్రమం గురించి పేటెంట్ పొందాడు. దాంతో పేరు అతనికి వచ్చింది. ఆ పరిశోధనలో అనేక మంది ఎడిసన్‌కు సహకరించారన్నది గమనించాలి. మరొకరెవరూ తదుపరి పరిశోధనలు చేయకూడదు, ఎడిసన్ లేదా అతని వారసులు మాత్రమే చేయాలంటే ఈ రోజు ఇన్ని రకాల బల్బులు వచ్చి ఉండేవి కాదు. పరిశోధనలకు మూలం అంతకు ముందున్న తరాల విజ్ఞానమే అన్నది తెలిసిందే.

చైనా శాస్త్రవేత్తల పరిశోధనల్లో పెద్దగా పస ఉండదు, నాసిరకం, ఇతరులు చేసిన వాటిని అటూ ఇటూ మార్చి నూతన పరిశోధనల పేరుతో సమర్పిస్తున్నారు, ఒకే వనరు నుంచి కాపీ పరిశోధనలు వస్తున్నాయి, ఇతరులు బొమ్మలను మరో కోణంలో కొత్తవిగా చూపుతున్నారు అనే ఆరోపణలు చేస్తున్నారు కొందరు. చైనాలో ఉన్న అవినీతిని తొలగించేందుకు ఎలాంటి కఠిన శిక్షలను అమలు చేస్తున్నారో తెలిసిందే. పరిశోధనా రంగంలో ఉన్నవారు కూడా అవినీతికి పాల్పడితే వారి నుంచి వచ్చిన వాటిని అంతర్జాతీయ సమాజం పక్కన పెట్టవచ్చు. పరిశోధనలను ప్రోత్సహించే క్రమంలో ప్రచురించిన పత్రాల ప్రాతిపదికన చైనా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించిన కారణంగా కొందరు అవినీతికి పాల్పడి ఉండవచ్చు తప్ప మొత్తంగా నకిలీ అనే వారిని చేసేదేమీ లేదు. ఇప్పుడు అలాంటి ప్రోత్సహకాలను నిలిపివేసింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి వాస్తవం, సాధిస్తున్న అద్భుతాలు నిజం. ఈ పూర్వ రంగంలో చైనా మీద బురద జల్లేందుకు కుహనా శాస్త్ర పరిశ్రమ పేరుతో వారినీ వీరిని ఉటంకించి ఫైనాన్సియల్ టైమ్స్ ఒక కథను అల్లింది. చైనాదంతా బోగస్ అని అమెరికా ఇతరులను నమ్మించేందుకు ప్రచారం చేయవచ్చు తప్ప దాన్ని వారే నమ్మటం లేదు. చైనాతో పోటీని తట్టుకొనేందుకు వచ్చే పది సంవత్సరాల్లో శాస్త్ర పరిశోధనలకు రెండు వందల బిలియన్ డాలర్లను అధ్యక్షుడు జో బైడెన్ నిధుల మంజూరు చేసేవాడే కాదు.

ఇంతవరకు ప్రపంచంలో చైనా గురించి చేసినన్ని తప్పుడు ప్రచారాలు మరొక దేశం గురించి లేవంటే అతిశయోక్తి కాదేమో! ఎవరు అవునన్నా కాదన్నా చైనా నేడు సాంకేతిక, ఆర్థిక రంగాల్లోనే కాదు, శాస్త్ర రంగంలో కూడా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలను సవాలు చేస్తూ ముందుకు పోతోంది. అది కూలిపోవాలి, పేలిపోవాలని ఎన్ని దుష్ట కోరికలు కోరుకున్నప్పటికీ, కూలుతుందని తేదీలు, సంవత్సరాలను ఉటంకించినప్పటికీ అలాంటి జాడలేమీ లేవు. అనేక రంగాలలో ముందుకు పోవటానికి జనానికి జవాబుదారీగా ఉండే కమ్యూనిస్టు భావజాలం కలిగిన శక్తులు అక్కడ అధికారంలో ఉండటమే కారణం. దోపిడీ లేని మరో సమాజ నిర్మాణం సాధ్యమే అని నిరూపించేందుకు కమ్యూనిస్టులు ముందుకు పోతుండగా అడ్డుకొంటున్న ప్రతిసారీ ఆటంకాలను అధిగమించి ముందుకు పోతున్నది. ఆ క్రమంలో ఉన్న లోపాలను చైనా ప్రభుత్వం, పార్టీ కూడా దాచుకోవటం లేదు. వాటిని అధిగమిస్తూ, అందుకు పాల్పడిన వారిని కఠినంగా అదుపు చేస్తూ జగన్నాథ రథం ముందుకు పోతున్నది. పరిశోధన-అభివృద్ధి రంగంలో 2022లో అమెరికా 660 బి.డాలర్లు ఖర్చు చేయగా జిడిపిలో అది 2.6 శాతం. అదే చైనా 556 (3.1), జపాన్ 194 (3.4) భారత్ 159 (0.56) బి.డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు వికీపీడియా వెల్లడించింది. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా జిడిపిలో 5.9, 5 శాతాల చొప్పున అగ్రస్థానంలో ఉన్నాయి. అందుకే పిండి కొద్దీ రొట్టె అంటారు.

★

నివాళి

చే అంటే ... ప్రశ్నించడమే...

నేడు చే గువేరా 95వ జయంతి

ప్రపంచ మానవాళి విముక్తి కోసం...భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా...అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా...ఆఖరి క్షణం వరకూ పోరాడిన ధీరుడు, కోట్లాది మంది యువత గుండెల్లో నిలిచిన గెరిల్లా యోధుడు చే గువేరా.

చే...ఒక గెరిల్లా విప్లవకారుడు, మనస్సున్న డాక్టర్, మహాకవి, గొప్ప రచయిత, ప్రాణం ఇచ్చే స్నేహితుడు, మిలటరీ వ్యూహకర్త, క్యూబా విముక్తి యోధుడు, చదరంగంలో గ్రాండ్ మాస్టర్, అన్నింటికీ మించి అమెరికా సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కోణాలు చేగువేరాలో చూడవచ్చు. ఆయన జీవితమే నేటి యువతరానికి ఆదర్శం.

చేగువేరా అర్జెంటీనా లోని రోసారియోలో 1928 జూన్ 14న ఎర్నెస్టో గువేరా లించ్, సెలియా దంపతులకు జన్మించాడు. బ్యూనస్ ఆఫ్ ఎయిర్స్ విశ్వవిద్యాలయంలో వైద్యశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. 1949 లోనే అర్జెంటీనాలో ఒంటరిగా, తర్వాత 1952లో మిత్రుడు ఆల్బర్ట్ గ్రినిడాతో కలిసి లాటిన్ అమెరికా మొత్తాన్ని మోటారు బైక్ యాత్ర ద్వారా చుట్టేశాడు. అప్పుడే అమెరికన్ సామ్రాజ్యవాద కంపెనీలు ప్రజలను ఎలా దోచుకుంటున్నాయో చేగువేరాకు అర్థమైంది. ఈ దోపిడీని అరికట్టాలని, పేద ప్రజలకు అండగా నిలబడాలని మోటారు సైకిల్ యాత్రలోనే ఒక నిర్ణయానికి వచ్చాడు. వైద్యుడిగా కొంతమంది రోగులకు వైద్యం చేసే బదులు సమాజానికి పట్టిన అత్యంత ప్రమాదకరమైన జబ్బును వదిలించాలనుకున్నాడు. ఇదే సమయంలో గ్వాటెమాలా దేశంలో జాకెబ్ అర్బెంజ్ ప్రభుత్వం ప్రజలకు అనుకూల నిర్ణయాలు తీసుకుందని అమెరికన్ సామ్రాజ్యవాదులు సిఐఏ కుట్ర ద్వారా ప్రభుత్వాన్ని కూల్చడాన్ని ప్రత్యక్షంగా చూశారు. అక్కడినుండి మెక్సికో చేరుకున్నారు 1955లో ఒక రాత్రి వేళ క్యూబాలో బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవ సారథి ఫైడెల్ క్యాస్ట్రోతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నాడు. ముందు డాక్టర్‌గా సాయుధ దళంలో చేరాడు. 1956లో క్యాస్ట్రో రూపొందించిన సాయుధ తిరుగుబాటు పథకాన్ని అమలు చేయడానికి గ్రాన్మా అనే పడవలో చేగువేరాతో సహ 81 మందితో గెరిల్లా పోరాటానికి క్యూబాకు బయలుదేరారు. గెరిల్లా పోరాటం సందర్భంగా దళానికి డాక్టర్‌గా బయలుదేరిన చేగువేరా పరిస్థితిని బట్టి ఫైటర్ అయ్యాడు. శత్రువుల వ్యూహాలను పసిగట్టి ఎత్తులకు పై ఎత్తులు వేసి శత్రువు సైన్యాన్ని చిత్తు చేశాడు. అనతికాలంలోనే కమాండర్ అయ్యాడు. శాంతక్లారాలో తిరుగుబాటుతో బాటిస్టా ప్రభుత్వానికి చావుదెబ్బ తగిలింది. 1959లో క్యూబాలో విప్లవం విజయవంతమైంది. హవానాలో విజయోత్సవ ర్యాలీలో క్యాస్ట్రో తో కలిసి చే పాల్గొన్నాడు. క్యూబా ప్రభుత్వంలో పారిశ్రామిక విభాగం అధ్యక్షుడిగా, క్యూబా బ్యాంకు అధ్యక్షుడిగా, పారిశ్రామిక మంత్రిగా వివిధ బాధ్యతలు నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. తన లక్ష్యం ఇంతటితో ఆగదని ప్రపంచ దేశాలను విముక్తి చేయాలనే సంకల్పంతో 1965లో క్యూబా వదిలి కాంగో అక్కడ నుంచి టాంజానియా, జెకోస్లోవేకియాలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. 1966లో బొలీవియా దేశంలో నాకహుజ్ ప్రాంతాల్లో సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. కంటి మీద కునుకు లేని అమెరికా సామ్రాజ్యవాదులు ఎలాగైనా చేగువేరాను చంపాలని, లేకపోతే తమ ఆటలు సాగవని గ్రహించారు. 1967 అక్టోబర్ 9న లా హిగెయెరా పట్టణంలో ఒక చిన్న గదిలో చేగువేరాను బంధించి చంపారు అమెరికన్ సామ్రాజ్యవాదులు. చేగువేరాను భౌతికంగా లేకుండా చేసి చివరకు ఆయన శవాన్ని కూడా దొరకకుండా చేశారు. కానీ ఈ రోజు కోట్లాది యువత గుండెల్లో, ప్రశ్నించే ప్రతి గొంతులో, అన్యాయాన్ని ఎదిరించే ప్రతి పిడికిలిలో చేగువేరా స్ఫూర్తి వుంటోంది. ఇస్తోంది.

కేవలం 39 ఏళ్ల వయసులోనే కార్మిక, కష్టజీవుల రాజ్యం కోసం, ఈ దోపిడీ సమాజాన్ని కూల్చేయడం మినహ మరో మార్గం లేదని నమ్మి దాని కోసం తన ప్రాణాలను సైతం బలిపెట్టాడు. అందుకే చేగువేరా అంటే విప్లవం, చేగువేరా అంటే చైతన్యం, చే గువేరా అంటే ప్రశ్నించడం, చేగువేరా అంటే సమానత్వం, చేగువేరా అంటే నియంతృత్వ పాలనకు చరమ గీతం. క్యాస్ట్రో మాటల్లో చెప్పాలంటే చేగువేరా ఒక అసాధారణ సామర్థ్యం గల ఒక సేనాని. యుద్ధక్షేత్రంలో ఏ మాత్రం భయపడకుండా దూసుకెళ్లడం చేగువేరా సహజ లక్షణం.

1964లో చేగువేరా తన కూతురికి లేఖ రాస్తూ ఇలా అంటాడు- ప్రపంచంలో ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా స్పందించగలగాలి. నేడు ఈ మాటే కోట్లాది మంది యువతకు ఆదర్శంగా మారింది. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని, అణచివేతను యువత ప్రశ్నించాలి, తీవ్రంగా నిరశించాలి. నేడు చేగువేరా జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే ఘన నివాళి ఇదే.

- జి. రామన్న,
డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి,
సెల్ : 9177590726

సెటైర్

విజ్ఞానమే వెలుగు

శిష్యుడు: గురువు గారూ... గురువు గారూ... అసలు విజ్ఞానం అంటే ఏమిటి? అజ్ఞానం అంటే ఏమిటి? అర్జంటుగా బోధపరచండి.

గురువు: ఎందుకంత అర్జంటు. ఏం కొంపలు మీదకు వచ్చింది శిష్యా?

శిష్యుడు: మనిషిని ముందుకు నడిపించేది విజ్ఞానమేనని మీరు నాకు ఎన్నోసార్లు చెప్పారు కదా...

గురువు: అవును.

శిష్యుడు: మరైతే ధర్మం చెప్పవలసిన ధర్మాధిపతే ధర్మం తప్పి మాట్లాడితే అది విజ్ఞానం ఎలా అవుతుంది?

గురువు: ధర్మాధిపతి ఏమిటి? ధర్మం తప్పడమేమిటి? విషయం సూటిగా చెప్పు.

శిష్యుడు: ఒక వ్యక్తి ఒక అమ్మాయిని వివాహం చేసుకుంటానని మోసం చేశాడు. లైంగికంగా లొంగదీసుకున్నాడు. తీరా ఆ అమ్మాయి పెళ్ళి చేసుకోమని అడిగితే నీకు 'కుజ దోషం' ఉన్నదని దాటవేశాడు. పాపం ఆ అమ్మాయి చేసేది ఏమీ లేక, తనను పెళ్ళిపేరుతో మోసగించాడని ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టింది. అతగాడు బెయిలు కోసం కోర్టును ఆశ్రయించాడు. 'ఆ అమ్మాయికి కుజదోషం ఉన్నది గనుకనే తాను వివాహం చేసుకోవడం లేదని, ఒకవేళ వివాహం చేసుకుంటే కాబోయే భర్తనైన తనకు ప్రాణగండం ఉందని' బుకాయించాడు. ఇద్దరికీ వివాహం ససేమిరా కుదరదని అంటూ వాదించాడు. ఇక్కడ వరకు కథ బాగానే ఉంది గురువుగారూ.... కథ ఇక్కడే మలుపు తిరిగింది.

గురువు: ఎలా..?

శిష్యుడు: చెబుతా వినండి. అసలు ఆ అమ్మాయికి కుజదోషం ఉన్నదా? లేదా? ముందుగా తేల్చండి అంటూ లక్నో యూనివర్సిటీలో ఉన్న జ్యోతిష్య శాస్త్ర విభాగాన్ని సదరు అలహాబాదు హైకోర్టు ఆదేశించింది. ఆ అమ్మాయి జాతక చక్రాన్ని ఆమూలాగ్రం పరిశీలించి మూడు వారాల్లో నివేదికను సీల్డ్ కవర్‌లో ఇవ్వాల్సిందిగా సూచిస్తూ కేసును వాయిదా వేసింది. ఇప్పుడు నా డౌటు ఏమిటంటే... ఆ జ్యోతిష్య శాస్త్ర నివేదిక ఆధారంగా తీర్పు చెబుతారా ఏమిటీ అని..?

గురువు: జ్యోతిష్యం విశ్వవాప్తంగా ఆమోదం పొందిన విజ్ఞాన శాస్త్రం కాదు. విజ్ఞాన శాస్త్రం అంటే ఎక్కడైనా, ఏ ఖండంలోనైనా ఒకేలా అమలు జరిగేది. నిరూపితమైనది. ఆచరణ యోగ్యమైనది. ఆచరణసాధ్యమైనది. జ్యోతిష్య శాస్త్రానికి నమ్మకమే పునాది. ప్రాంతాలు, మతాలు, తెగలు ఆధారంగా అది మారిపోతుంది. అంతెందుకు ఇద్దరు పండితుల మధ్య కూడా ఒకలా ఉండదు. పాత 'మాయాబజార్' చిత్రంలో మనం చూడలేదా?

శిష్యుడు: అందుకే ఈ కథలో మరో ట్విస్ట్.

గురువు: ఏమిటది?

శిష్యుడు: ఈ వ్యవహారం కాస్తా విదేశీ పర్యటనలో ఉన్న మన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ దృష్టికి వెళ్ళింది. వెంటనే ఈ కేసును విచారించేందుకు ఓ బెంచ్ (ధర్మాసనం) ఏర్పాటు చేయమని రిజిస్ట్రీకి ఆదేశించారు. తదనుగుణంగా జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కలసి ధర్మాసనం కూడా ఏర్పడింది.

గురువు: మరింకే భేషుగ్గా ఉంది.

శిష్యుడు: వినండి గురువు గారూ... 'ఆ అలహాబాద్ హైకోర్టు ఆదేశాలేమిటి? ఈ కేసుకు -జ్యోతిష్య శాస్త్రానికి అసలు సంబంధం ఏమిటి? ఇది పూర్తిగా అసందర్భం. అనుచితం' అంటూ ఆ బెంచ్ విస్మయం వ్యక్తం చేసింది.

గురువు: నిజమేగా, ఇది ఆ అమ్మాయి వ్యక్తిగత గోప్యత (ప్రైవసీ) హక్కుకు భంగం కూడా...

శిష్యుడు: ధర్మాసనం కూడా అదే తెలిపిందండీ గురువు గారూ...కానీ కిందపడ్డా తమదే గెలుపు అని వాదించే మొండి ఘటాలు ఉంటాయిగా... జ్యోతిష్యశాస్త్రం కూడా ఓ విజ్ఞాన శాస్త్రమే అని వారు గుడ్డిగానే వాదిస్తున్నారు. ఇరు పక్షాల అంగీకారంతోనే ఆ అలహాబాదు హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిందని నిందితుడు తరుపు న్యాయవాది నమ్మబలుకుతున్నాడు.

గురువు: మబ్బులు మసకేసినంత మాత్రాన మండే సూర్యుడు కనిపించకపోతాడా? ఇదీ అంతే శిష్యా...

శిష్యుడు: అవునవును. అందుకే సుప్రీం కోర్టు, హైకోర్టు ఆ ఆదేశాలపై స్టే విధించింది.

గురువు: అర్థమయింది శిష్యా! ధర్మం - సత్యం ఒకే నాణానికి బొమ్మ-బొరుసు వంటివి. సత్యం కన్నా సత్య సంధత గొప్పది అని గాంధీజీ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. అందుకే తన జీవిత చరిత్ర పుస్తకానికి కూడా 'సత్యశోధన' అని నామకరణం చేశాడు. 'సత్యాన్వేషణే విజ్ఞాన శాస్త్రం' అని అరిస్టాటిల్ కూడా ఏనాడో పేర్కొన్నాడు. ధర్మాసనంపైన ఉన్న అధిపతులు ఏ స్థాయిలో వారైనా సత్యశోధన పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి. అది వారి వృత్తి ధర్మం కూడా. అజ్ఞానం అంటే అంధకారం, చీకటి. విజ్ఞానం అంటే వెలుగు. 'తమసోమా జ్యోతిర్గమయా' అంటే చీకటి నుండి వెలుగుకు మానవ జీవన పయనం.

విశ్వ రహస్యాలను, మానవ జాతి సాధించిన విజయాలను శాస్త్రీయ దృక్పథంతో క్రమబద్ధంగా అధ్యయనం చేయడం, అవగాహన పెంపొందించుకోవడమే విజ్ఞాన సముపార్జన. అదే మనిషిని ముందుకు నడుపుతుంది. మానవ జాతి పురోగతి అంటే అదే. అలాగాక నమ్మకాల మీద ఆధారపడే జ్యోతిష్యం, వాస్తు, క్షుద్రపూజలు ఏవైనా మనిషిని ముందుకు నడపవు సరి కదా ఒక్కోసారి వెనక్కి నడిపిస్తాయి. అగాధం లోకి పడేస్తాయి కూడా... ఇదీ అంతే.

- కె. శాంతారావు,
సెల్ : 9959745723

5 వేల విలేజ్ క్లినిక్‌లు!

- ఆగస్టు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పంద్రాగస్టు నాటికి ఐదు వేల విలేక్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద కూడా ఆ శాఖ అధికారులు ప్రస్తావించి తక్షణం నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఐదు కళాశాలలను ప్రాధాన్య తాపరంగా పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం రూ.675 కోట్లు కావాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు ఒకటి నుంచి వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించాల్సి ఉండడంతో అత్యవసరంగా రూ.28 కోట్లు విడుదల చేయాలని సంబంధితశాఖ అధికారులు కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పునరుద్ధరణ పనులకు సంబంధించి 96 పనులు చేపట్టాలని, అందులో 60 పునరుద్ధరణ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. దీనికోసం రూ.362 కోట్లు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

నెలాఖరుకు కిడ్నీ రీసెర్చ్ కేంద్రం

శ్రీకాకుళం జిల్లాలోని పలాసలో ఏర్పాటుచేస్తున్న కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కడప జిల్లాలోని పులివెందులలో 150 పడకల ఆస్పత్రిని కూడా నెలాఖరుకు ప్రారంభించాలని నిర్దేశించుకున్నారు. పులివెందుల, పాడేరు, ఆదోనిల్లో వైద్య కళాశాలలకు అవసరమైన సిబ్బందిని కూడా మంజూరు చేయాలని కోరుతున్నారు. ఈ మొత్తం పనులకు రూ.2,500 కోట్లు అవసరమవుతుందని వైద్యారోగ్యశాఖ అధికారులు సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మొత్తం లక్ష్యాన్ని పూర్తి చేయాలంటే అత్యంత త్వరగా నిధులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

బీహార్‌లో బిజెపి కుయుక్తులు

- దళిత నేత మాంజీకి ఎర!
- కేబినెట్ నుంచి వైదొలిగిన సంతోష్ సుమన్

పాట్నా : బీహార్‌లో ఈ నెల 23న జాతీయ స్థాయి ప్రతిపక్షాలు సమావేశం కానున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని జెడియస్ నేతృత్వ మహాఘట్బంధన్ కూటమి ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు బిజెపి ఎత్తులు వేస్తోందా? అనంటే తాజా పరిణామాలు అవుననే సంకేతాలిస్తున్నాయి. రాజకీయ పరిశీలకుల విశ్లేషణలు కూడా ఇదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దళిత నేత, హిందూస్థానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంజీని బిజెపి ప్రలోభాలకు గురిచేస్తోందన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మంత్రివర్గంలో మంగళవారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. జితన్ రామ్ మాంజీ కుమారుడు, రాష్ట్ర షెడ్యూల్డ్ తరగతులు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) శాఖ మంత్రి సంతోష్ సుమన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నెల 23న జాతీయ స్థాయి ప్రతిపక్ష పార్టీల సమావేశం పాట్నాలో నిర్వహించనున్న నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం నితీష్ కుమార్ గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. జెడియు సీనియర్ నేత, రాష్ట్ర ఆర్థిక మంత్రి విజయ్ కుమార్‌తో సమావేశం అనంతరం సుమన్ తన రాజీనామా విషయాన్ని ప్రకటించారు. హెచ్ఎఎం(ఎస్) పార్టీని జెడిఎస్‌లో విలీనం చేయాలంటూ ఒత్తిడి పెరుగుతున్నందునే తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని తెలిపారు. అయితే మహాకూటమిలో తమ పార్టీ భాగస్వామిగానే ఉంటుందని, ప్రభుత్వం నుంచి విడిపోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తమకు 5 లోక్‌సభ స్థానాలు కేటాయించాలని హెచ్ఎఎం(ఎస్) అధినేత జితన్ రామ్ మాంజీ ఇదివరకే డిమాండ్ చేసివున్నారు. పాట్నాలో జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి ఆహ్వానించకపోవడం పట్ల కూడా జితన్ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. బీహార్ శాసనసభలో హెచ్ఎఎంఎస్‌కు నలుగురు సభ్యులున్నారు. గతేడాది బిజెపి కూటమి నుంచి నితీష్ బయటకు రావడంతో మాంజీ భేషరతుగా మద్దతు ప్రకటించారు. అయితే బిజెపి నుంచి పెద్ద ఆఫర్ ఏదో వచ్చినందునే కేబినెట్ నుంచి నిష్క్రమణ నిర్ణయానికి దారితీసివుండవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏప్రిల్‌లో మాంజీ, ఆయన కుమార్ సంతోష్ సుమన్ కేంద్ర హోంమంత్రి, బిజెపి అగ్రనేత అమిత్ షాతో ఢిల్లీలో భేటీ అయ్యారు. దీనిపై నితీష్ సహచర మంత్రి లేసీ సింగ్ స్పందిస్తూ సంతోష్ వైదొలగడం వల్ల ప్రభుత్వంపై ఎటువంటి ప్రభావమూ ఉండబోదని తెలిపారు.

శ్రీవారి సేవలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవారి అనుగ్రహంతో భారతదేశం అన్నివిధాల అభివృద్ధి చెందాలని, స్వామివారిని ప్రార్థించినట్లు, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికే దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం పలుకుగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.

ఎస్వీ శిల్ప కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- తిరుపతి సిటి

టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర సాంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను సాంప్రదాయ కళంకారి కళలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కళాశాలలో జూలై 10వ తేదీ వరకు దరఖాస్తులు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 15వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 4 సంవత్సరాల డిప్లొమా, 2 సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సులో చేరదలచిన విద్యార్థులు కోర్సుల విద్యార్హతలు, ఇతర వివరాల కోసం టిటిడి వెబ్‌సైట్‌ను గానీ, కళాశాల కార్యాలయాన్ని 0877- 2264637, 98669 97290ను సంప్రదించాలని కోరారు.

వసతిగృహాల్లో నూతన మెనూను అమలు చేయాలి

- మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అమలు చేయబడుతున్న వివిధ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూతన మెనూను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక పద్మావతి అతిథి గృహం తిరుపతిలో చిత్తూరు, తిరుపతి జిల్లాల సాంఘిక సంక్షేమ, సాధికార అధికారులు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, ఈడి ఎస్సీ కార్పొరేషన్, జిల్లా కోఆర్డినేటర్ గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీలకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు సాంఘిక సంక్షేమ అధికారుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వసతి గహాల నిర్వహణ, పరీక్ష ఫలితాలపై, కళాశాలల హాస్టల్స్ నిర్వహణ మొదలైన అంశాలపై సమీక్షించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశలో ఇప్పటినుండే ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని సంక్షేమ అధికారులకు సూచించారు.

ప్రతిపక్షాల ఐక్యత దిశగా....

- 23న పాట్నాలో కీలక నేతల భేటీ

న్యూఢిల్లీ : బీజేపీకి వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేసే దిశగా ప్రతిపక్ష పార్టీలు అడుగులు వేస్తున్నాయి. ఆయా పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ నెల 23న బీహార్ రాజధాని పాట్నాలో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తారు. వచ్చే సంవత్సరంలో కీలకమైన లోక్‌సభ ఎన్నికలు జరగబోతున్న దృష్ట్యా బీజేపీని ఓడించేందుకు విస్తృత ప్రాతిపదికన కూటమిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి.

ప్రతిపక్ష నేతల మధ్య కొన్ని విభేదాలు ఉన్నప్పటికీ ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఐక్యత దిశగా సానుకూల సంకేతాలు అందించాయి. ఉదాహరణకు ఆదివారం దేశ రాజధానిలోని రాంలీలా మైదానంలో అమ్‌ఆద్మీ పార్టీ ర్యాలీ నిర్వహించింది. రాజధానిలో ప్రభుత్వ సర్వీసులపై కేంద్రానికి పెత్తనం కట్టబెట్టే ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా జరిగిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పక్కన రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబల్ ఆశీనులవ్వడం శుభ పరిణామమని పరిశీలకులు వ్యాఖ్యానించారు. ఎందుకంటే కేజ్రీవాల్ తయారు చేసుకున్న 'అవినీతిపరుల' జాబితాలో సిబల్ పేరు కూడా ఉంది.

అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఆందోళన నిర్వహించిన సమయంలో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పుడు కేజ్రీ విప్పిన అవినీతిపరుల చిట్టాలో సిబల్ సహా చాలా మంది నేతల పేర్లే ఉన్నాయి. అయితే పరువునష్టం కేసుల నుండి బయటపడేందుకు ఆ తర్వాత వారిలో చాలా మందికి కేజ్రీ క్షమాపణలు చెప్పారు. వీరిలో సిబల్, ఆయన కుమారుడు అమిత్ కూడా ఉన్నారు. సిబల్ కమ్యూనికేషన్ల మంత్రిగా ఉన్నప్పుడు అమిత్ ఒక టెలికం కంపెనీ తరఫున కోర్టుకు హాజరయ్యారని, తద్వారా పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని కేజ్రీ ఆరోపించారు.

కేజ్రీ 'అవినీతిపరుల' జాబితాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, పలువురు యూపీఏ మంత్రులు, సమాజ్‌వాదీ పార్టీ నేత దివంగత ములాయం సింగ్ యాదవ్, ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూఖ్ అబ్దుల్లా కూడా ఉన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టేందుకు శరద్ పవార్‌తోనూ, ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్‌తోనూ కేజ్రీవాల్ ఇప్పటికే సమావేశమయ్యారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పుడు ఆయన ఆ చర్యను సమర్థించారు. గత వారం నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఇదే విషయాన్ని ప్రస్తావించి తాము ప్రతిపక్ష కూటమిలో చేరబోమని స్పష్టం చేశారు.

ప్రతిపక్షాల ఐక్యతకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారు. పాట్నాలో ప్రతిపక్ష సదస్సుకు ఆయనే ఆతిథ్యం ఇస్తున్నారు. ఈ విషయంలో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ చేస్తున్న కృషి కూడా తక్కువేమీ కాదు. ఇక అనునిత్యం కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా విభేదాలను విస్మరించి సదస్సుకు హాజరవుతున్నారు. ఇక కాంగ్రెస్ సంగతి చెప్పనక్కరలేదు. పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఆ పార్టీ పట్టువిడుపుల ధోరణి ప్రదర్శిస్తూ ఐక్యత విషయంలో ముందుడుగు వేస్తోంది. తమిళనాడు నుండి డీఎంకే, జార్ఖండ్ నుండి జేఎంఎం, మహారాష్ట్ర నుండి ఎన్‌సీపీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), బీహార్ నుండి జేడీయూ, ఆర్జేడీ ఈ సమావేశంలో భాగస్వాములవుతున్నాయి. దేశంలో కీలక శక్తిగా ఉన్న వామపక్ష పార్టీలు కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నాయి. అయితే దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో మాత్రం ప్రతిపక్షాలకు సరైన భాగస్వామి కన్పించడం లేదు.

	స్థిరాస్తి వివరణ: షెడ్యూలు-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామపంచాయతి, ఆర్.ఎస్.నం.126/2ఎ, పాత అసెస్మెంట్ నం.2627, కొత్త అసెస్మెంట్ నం.571, సైటు విస్తీర్ణం 407చ.గ.లు, సరిహద్దులు: **తూర్పు:** కె. సాంబశివ రావు& ఇతరుల ఆస్తి 50-9'అ.లు, **దక్షిణం:** 16-6అ.ల వెడల్పు పంచాతి రోడ్ 72-0"అ.లు, **పడమర:** ఎన్. మంగయ్య నాయుడు ఆస్తి 53-0'అ.లు, **ఉత్తరం:** యు. సత్యవాణి ఆస్తి 69-3'అ.లు, ఈ సరిహద్దుల్లో 407చ.గ.లు లేదా 340.304చ.మీ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 25.43చ.గ.లు లేదా 21.26చ.మీ.ల విస్తీర్ణపు ఉమ్మడి విడదీయలేని భాగం. **షెడ్యూలు-బి:** పై పేర్కొన్న పూర్తి ఏ షెడ్యూలు ఆస్తి లో "పవనపుత్ర ఎంక్లేవ్" పేరున నిర్మించిన అపార్టుమెంట్ 3వ అంతస్తులోని ఫ్లాట్ నం. టిఎఫ్-4, సరిహద్దులు: **తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** టిఎఫ్-2 మరియు టిఎఫ్-4 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, ఈ పై సరిహద్దుల మధ్య ఫ్లాట్ నం.టిఎఫ్-4 విస్తీర్ణం 760చ.అ.ల ప్లింత్ ఏరియా, 20చ.అ.ల ఉమ్మడి ఏరియా, 20చ.అ.ల టూవీలర్ పార్కింగ్, అన్ని అమెనిటీస్, ఫిక్షర్స్, ఫిటింగ్స్‌తో ఈసిమెంట్ హక్కులన్నింటితోపాటు మెట్లు, లిఫ్ట్, నీరు, డ్రైనేజి వంటి ఉమ్మడి సదుపాయలలో ఉమ్మడి హక్కులతోసహా.					
5.	10056428	శ్రీ బల్లి వికాస్ (రుణగ్రహీత), శ్రీ బల్లి నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత)	**రూ.23,28,905/-** (రూపాయలు ఇరవైమూడు లక్షల ఇరువై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు మాత్రమే) & **27.04.2021**	Rs. 15,00,000/- (రూపాయలు పదిహేను లక్షలు మాత్రమే)	Rs. 1,50,000/- (రూపాయలు ఒక లక్ష యాభై వేలు మాత్రమే)	భౌతికం
	స్థిరాస్తి వివరణ: షెడ్యూలు: పతంగులూరు గ్రామం& గ్రామపంచాయతి, ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తరువాత ఆర్.ఎస్.నం.125/2సి, డోర్ నం.1-153/ఎ దగ్గర, ఎస్‌సి స్ట్రీట్, రెడ్డిగూడెం మండలం, ఎస్‌ఆర్‌ఓ మైలవరం-521 230, కృష్ణా జిల్లా, ఎ.పి. గ్రౌండ్ & మొదటి అంతస్తుతో ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్‌తోసహా అన్ని ఈసిమెంట్ హక్కులతో ఎక.0.33సెంట్లకుగాను ఎక.0.14సెంట్ల విస్తీర్ణం. సరిహద్దులు: **ఐటెం నం.1:** 150చ.గ.ల విస్తీర్ణం, సరిహద్దులు: **తూర్పు:** డ్రైనేజి కాలువ, **దక్షిణం:** బల్లి ఫ్రాన్సిస్ & ఇతరుల ఆస్తి, **పడమర:** బస్ షెల్టర్, **ఉత్తరం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, **ఐటెం నం.2:** 150చ.గ.ల విస్తీర్ణం. సరిహద్దులు: **తూర్పు:** అరెటమ్మ కాలువ, **దక్షిణం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్డు, **పడమర:** కోల్సు కోనమ్మ ల్యాండ్, **ఉత్తరం:** మిక్కిలి జాన్ ల్యాండ్, **ఐటెం నం.1&2, మొత్తం 300చ.గ.ల సైటు దానిపై ప్రతిపాదిత నిర్మాణంతోసహా.**					
7.	10147431	శ్రీ ఏవూరి నాగరాజు (రుణగ్రహీత) శ్రీమతి ఏవూరి ఇంద్రజా (సహ-రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	Rs. 14,60,000/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఆరవై వేలు మాత్రమే)	Rs. 1,46,000/- (రూపాయలు ఒక లక్షల నలభై ఆరు వేలు మాత్రమే)	భౌతికం
	స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామపంచాయతి& గ్రామం వద్ద ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1లో, ఎల్.పి.నం.53/2016 ఆధారంగా ఎపిసిఆర్‌డిఏ విజయవాడ వారిచే ఆమోదించిన లేఔట్, లేఔట్ ప్లాన్ ప్లాట్ నం.203, విస్తీర్ణం 200చ.గ.లు, ప్లాట్ నం.204, విస్తీర్ణం 150చ.గ.లు, ప్లాట్ నం.211వ, విస్తీర్ణం 150చ.గ.లు, ప్లాట్ నం.212 విస్తీర్ణం 200చ.గ.లు మొత్తం 04 ఒపెన్ ప్లాట్లు విస్తీర్ణం 700చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 70-0'అ.లు, **దక్షిణం:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 90-0'అ.లు, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 70-0'అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.205 & 210, 90-0'అ.లు పై సరిహద్దుల్లో అన్ని ఈసిమెంట్ హక్కులతోపాటు 700చ.గ.లు లేదా 585.29చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు.					
8.	10229198	శ్రీ కొలగాని యేడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలగాని వీర రాగమ్మ (సహ-రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	Rs. 5,75,000/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేలు మాత్రమే)	Rs. 57,500/- (రూపాయలు యాభై ఏడు వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం
	స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామపంచాయతి & గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, ఎల్.పి.నం.53/2016 ఆధారంగా ఎపిసిఆర్‌డిఏ విజయవాడ వారిచే ఆమోదించిన లేఔట్, లేఔట్ ప్లాన్ ప్లాట్ నం.207, విస్తీర్ణం 248.75చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.208, **దక్షిణం:** ప్లాట్ నం.206, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. **ఈ సదరు సరిహద్దుల్లో 248.75చ.గ.లు లేదా 207.97చ.మీ.ల ఖాళీ సైటు అన్ని ఈసిమెంట్ హక్కులతోసహా.**					
9.	10390190	శ్రీ బోడెపూడి నాగేశ్ (రుణగ్రహీత), శ్రీమతి బోడెపూడి భారతి (సహ-రుణగ్రహీత)	Rs.22,30,210/- & 19.03.2020	Rs. 8,90,000/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై వేలు మాత్రమే)	Rs. 89,000/- (రూపాయలు ఎనభై తొమ్మిది వేలు మాత్రమే)	భౌతికం
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, నర్సారావుపేట రెవెన్యూ జిల్లా, అమరావతి ఎస్‌ఆర్‌ఓ, దిడుగు గ్రామం వద్ద డి. నం.116-3లో ఎక.1-83సెంట్లు మరియు డి.నం.116-1 విస్తీర్ణం ఎక.0-57సెంట్లు మొత్తం ఎక.2-40 సెంట్ల ల్యాండ్‌ను ఎల్.పి.నం.20/2018/జిఎన్‌టి ఆధారంగా ఎపిసిఆర్‌డిఏ వారిచే ఆమోదించిన లేఔట్ హరిత ఇన్‌ఫ్రా & డెవలపర్స్ ఫేజ్-1 పేరున ఇంటి ప్లాట్లుగా విభజించిన ల్యాండ్‌లో అట్టి ప్లాట్ నం.4 విస్తీర్ణం 345చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** లేఔట్ ప్లాన్ ఖాళీ సైటు 46-0"అ.లు, **దక్షిణం:** గంగిరెడ్డి రామిరెడ్డి ఆస్తి 62-2"అ.లు, **పడమర:** 60-0అ.లు వెడల్పు సర్కారు డొంక 47-3"అ.లు, **ఉత్తరం:** లేఔట్ ప్లాన్ ప్లాట్ నం.03 72-10'అ.లు. **ఈ నాలుగు సరిహద్దుల్లో ప్లాట్ నం.4 విస్తీర్ణం 345చ.గ.లు లేదా 288.42చ.మీ.ల సైటు.**					
10.	97172 13	శ్రీ రఘునాథగుప్త అర్వపల్లి, శ్రీమతి భారతి అరవపల్లి	**రూ.20,97,385/-** (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఎనభై ఐదు మాత్రమే) & **18.07.2022**	Rs. 16,11,000/- (రూపాయలు పదహారు లక్షల పదకొండు వేలు మాత్రమే)	Rs. 1,61,100/- (ఒక లక్ష అరవై ఒక వేల ఒక వంద మాత్రమే)	భౌతికం
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్‌ఆర్‌ఓ, బొగరాబీడు, స్టటిపేట్, 2వ లైన్, కొత్త వార్డు నం.5, పాత వార్డు నం.3, బ్లాక్ నం.12, టి.ఎస్.నం.722/3, రీ-సర్వే నం.టిఎస్ నం.722/4, గుంటూరులోని మింజువాలె ఎక.6.26518సెంట్లు, 110చ.గ.లు (91.97చ.మీ.)ల విస్తీర్ణంతో ఆస్తి యొక్క మొత్తం భాగం **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 19.6అ.లు, **పడమర:** దావల మరియమ్మ టైల్డ్ ఇల్లు 21.0అ.లు, **ఉత్తరం:** పులి పద్మజ ఇల్లు 21.0అ.లు, **దక్షిణం:** ప్రత్తిపాటి తొరోజమ్మ ఇల్లు 49.6అ.లు.					

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **15 రోజుల్లో**గా తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందిన ఇ-వేలం నిలిపివేయబడుతుంది. [illegible]

నిబంధనలు & షరతులు:

[illegible]

ప్రదేశం: విజయవాడ
తేదీ: 14.06.2023
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కేసూ లేదు.. దర్యాప్తూ లేదు !

కోవిన్ డేటా లీక్‌పై సెర్ట్ ఇన్ మౌనం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కోవిన్ డేటా లీక్ వ్యవహారంలో ఇప్పటి వరకూ దర్యాప్తు విషయంపై అతీగతీ లేదు. సైబర్ నేరాలకు సంబంధించిన అనుమానాస్పద లావాదేవీలు, డేటా లీక్‌ల వ్యవహారాలపై అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ సమగ్ర దర్యాప్తునకు కృషి చేయాల్సిన ఇండియన్ కంప్యూటర్ ఎమెర్జెన్సీ టీం (సెర్ట్ – ఇన్) మౌనం దాల్చడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సెర్ట్ ఇన్ అనేది సైబర్ సెక్యూరిటీ వ్యవహారాల్లో పౌరులకు అవగాహన కల్పించడం, హ్యాకింగ్, డేటా లీక్ వంటి వ్యవహారాలు వెలుగులోకి రాగానే దర్యాప్తు చేపట్టి వాస్తవాలు బయటపెట్టడం కోసం ఏర్పాటు చేసిన నోడల్ ఏజెన్సీ. ఇది కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ పరిధిలో పనిచేస్తుంది.

కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు టీకాలు వేయించుకోవడానికి ప్రజలు తమ వివరాలను కోవిన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న సంగతి విదితమే. ఇప్పుడు ఈ డేటానే మొత్తం లీక్ అయినట్లుగా కథనాలు వస్తున్నాయి. ఇలాంటి డేటా లీకేజీ వ్యవహారాలు, హ్యాకింగ్ వంటి ఘటనలు జరిగిన వెనువెంటనే సెర్ట్ ఇన్ రంగంలోకి ప్రవేశించి స్వీయ దర్యాప్తు చేసి తన దర్యాప్తులో వెలుగుచూసిన వాస్తవాలను బయటపెడుతుంది. దీనివల్ల అయోమయానికి తెరపడుతుంది. కానీ కోవిన్ డేటా లీకేజీ వ్యవహారంలో సెర్ట్ ఇన్ ఇప్పటి వరకు దర్యాప్తు చేసినట్లుగానీ, ఒక వేళ దర్యాప్తు చేసివుంటే అందులో వెలుగుచూసిన విషయాలను కానీ వెల్లడించలేదు. సాధారణంగా ఇలాంటి వ్యవహారాలు వెలుగులోకి రాగానే ఆధార్, పాస్‌పోర్టు నంబర్లు, ఇతర వ్యక్తిగత వివరాలు హ్యాక్‌కు గురయ్యే వీలుందని సెర్ట్ ఇన్ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తుంది. కానీ కోవిన్ విషయంలో అలాంటి హెచ్చరికలేవీ రావడం లేదు. కోవిన్ పోర్టల్‌లో డేటా ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ కూడా కట్టలేదని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దీనిపై స్పందించేందుకు మీడియా ప్రతినిధులు సెర్ట్ ఇన్ అధికారులను సంప్రదించగా వారి నుంచి ఎటువంటి ప్రతిస్పందన రాలేదు.

గోప్యత ప్రాథమిక హక్కు

వ్యక్తిగత సమాచారంతో సహా గోప్యత అనేది ప్రజల ప్రాథమిక హక్కు అని 2017లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే డేటా ప్రొటెక్షన్ బిల్లు ఆమోదించకుండా కేంద్రంలోని మోడీ సర్కార్ తొక్కిపెడుతూవస్తోంది. సెర్ట్ ఇన్ నుంచి ఇప్పటి వరకూ ఏదైనా సమాచారం బయటకు వచ్చింది అంటే అది కేవలం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నుంచే..కోవిన్ డేటా లీకేజీ నేపథ్యంలో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు..డేటా బోట్ ద్వారా సమాచారం ఎప్పుడు, ఎక్కడ నుంచి లీక్ అయ్యిందనేది స్పష్టత లేదని ఆయన తెలిపారు. అయితే ఈ డేటా కోవిన్ నుంచి నేరుగా లీక్ కాలేదని, ఒక ఆరోగ్య కార్యకర్త నుంచి లీక్ అయ్యిందని క్లౌడ్‌సెక్ అనే ప్రయివేటు సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. వాస్తవానికి ప్రస్తుతం వెలుగుచూసిన సమాచారం కంటే ఇంకా పెద్ద మొత్తంలోనే లీక్ అయ్యింవుంటుందని, కోవిన్ పోర్టల్ కూడా యాక్సెస్ చేయలేనంత సమాచారం లీక్ అయ్యివుండే అవకాశముందని సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు కోవిన్ పోర్టల్ కేవలం పుట్టిన సంవత్సరాన్నే మాత్రమే యాక్సెస్ చేయగలదని, కానీ డేటా చోరీకి పాల్పడినవాళ్లు పుట్టిన తేదీతో సహా యాక్సెస్ చేయగలరని విశ్లేషించారు.

పారదర్శక దర్యాప్తు అవసరం

ప్రభుత్వం ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండాలని, ఏ రంగంలోనైనా ప్రభుత్వ మౌలిక సదుపాయాల పట్ల ప్రజలకు విశ్వసనీయత కలిగించేలా పాదర్శకత అవసరమని సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. డేటా లీకేజీ వ్యవహారంపై సమగ్రమైన పారదర్శకతతో కూడిన దర్యాప్తు చేపట్టాలని న్యూఢిల్లీ కేంద్రంగా పని చేసే సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ లీగల్ డైరెక్టర్ ప్రశాంత్ సుగథన్ తెలిపారు. సెర్ట్ ఇన్ దర్యాప్తు 'పారదర్శక ప్రక్రియ ద్వారా చేపట్టాలి. పౌరులకు సంబంధించిన సాంకేతిక మౌలిక సదుపాయాల పట్ల ప్రజల్లో విశ్వసం పెపొందించేలా ఈ దర్యాప్తు ముందుకు సాగాలి' అని ఆయన కోరారు. కానీ ఈ విశ్వసనీయత కలిగించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవీ లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డేటా ప్రొటెక్షన్ చట్టం ఇంకా ఆమోదం పొందకున్నా..ప్రస్తుతం అందుబాటులో ఉన్న చట్టాల ప్రకారం కూడా ప్రభుత్వం చాలా చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. డేటా రక్షణకు ఇప్పటికైనా ప్రభుత్వం తగిన మార్గదర్శకాలను జారీ చేయాల్సిన అవసరముందని ఆయన తెలిపారు.

అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ విచారణ వాయిదా

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలంటూ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. సునీతా రెడ్డి పిటిషన్‌పై సిబిఐకి నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్ విచారణను ఈనెల 19కి వాయిదా వేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎ.అమానుల్లాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అయితే ధర్మాసనం సీనియర్ న్యాయవాదులను వాదించేందుకు నిరాకరించింది. దీంతో సునీతా రెడ్డి వాదనలు వినిపించింది. దీనిపై స్పందించిన జస్టిస్ విక్రమ్ నాథ్ ఎవరైనా న్యాయవాది సహాయం తీసుకోవచ్చని సూచించారు. దీంతో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లుథ్రాను సునీతా సాయం కోరింది. అనంతరం ఈ పిటిషన్‌ను జూన్ 19న విచారిస్తామని తెలిపింది.

ఆనందంగా.. ఆహ్లాదకరంగా.. భద్రంగా !

- మహిళల కోసం పర్యాటక మిత్ర యాప్
- త్వరలో ప్రారంభించనున్న కేరళ

తిరువనంతపురం : కేరళలో ప్రకృతి సోయగాలను, చారిత్రక ప్రదేశాలను ఆనందంగా ఆస్వాదిస్తూ ఆహ్లాదకరంగా, భద్రంగా ప్రయాణం సాగించేందుకు మహిళల కోసం ఆ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మహిళల కోసం ప్రత్యేకంగా పర్యాటక మిత్ర యాప్‌ను త్వరలోనే ప్రారంభించనుంది. పర్యాటక రంగంలో మహిళా సాధికారత దిశగా దేశంలోనే తొలిసారిగా మహిళల కేంద్రంగా పర్యాటక రంగంలో ప్రత్యేక చర్యలు చేపట్టిన తొలి రాష్ట్రంగా ఇప్పటికే కేరళ గుర్తింపు పొందింది. మహిళల కోసం స్నేహపూర్వక పర్యాటకం ప్రాజెక్టు అమల్జేసేందుకు బాధ్యతాయు పర్యాటక (ఆర్‌టి) మిషన్ అనే ఒక నోడల్ ఏజెన్సీ కూడా ఏర్పాటు చేశారు. 'మహిళల పర్యాటక మిత్ర' యాప్ కంటెంట్ ఈ సంస్థే అభివృద్ధి చేస్తోంది. పర్యాటక క్షేత్రాల లోకేషన్, మ్యాప్, చిత్రాలు, వివిధ ప్రాంతాలకు చెందిన స్థానిక సామాజిక, సాంస్కృతిక సంప్రదాయాల వివరాలతో ఈ యాప్ రూపుదిద్దనున్నారు. ఐక్యరాజ్యసమితి మహిళ సాధికారిక పర్యాటక లక్ష్యాల్లో నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ కేరళ పర్యాటక రంగంలో పెను మార్పులు తీసుకొచ్చిందని, మహిళల కోసం ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను అందుబాటులో ఉంచడమే కాకుండా వారి భద్రత కోసం కూడా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆర్‌టి మిషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ కె రూపేశ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మహిళా పర్యాటకులకు సహాయపడేందుకు 1800 మంది మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి (మహిళా విభాగం)తో సహా వివిధ సంస్థలకు చెందిన దాదాపు 1.5 లక్షల మంది మహిళలు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవుతున్నట్లు రూపేశ్ తెలిపారు. దీనిద్వారా రాష్ట్రంలోని 30 వేల ఉద్యోగాలు సృష్టించనున్నట్లు పేర్కొన్నారు.

కన్నడ రచయిత టిఎస్ రామస్వామి మృతి



బెంగళూరు : కన్నడనాట 'హాడు..పాడు' రాముగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ రచయిత, జర్నలిస్టు టిఎస్ రామస్వామి (69) మృతి చెందారు. మైసూరులో సరస్వతిపురంలోని ఆయన నివాసంలో మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన అవివాహితుడు. ఇద్దరు తోబుట్టువులు ఉన్నారు. రామస్వామి మృతి పట్ల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంతాపం ప్రకటించారు. రాము తనకెంతో సన్నిహిత మిత్రుడని పేర్కొన్నారు. ఇటు పాత్రికేయరంగంలోనూ, ఇటు సాహిత్యరంగంలోనూ రాము విశేష సేవలందించారని సంతాప సందేశంలో సిద్ధరామయ్య కొనియాడారు.

పిప్లీలో కొనసాగుతున్న అన్నదాతల ఆందోళన

- రెండో రోజూ 44వ జాతీయ రహదారి దిగ్బంధనం

జాతీయ రహదారిని దిగ్బంధించిన రైతులు

కురుక్షేత్ర : పొద్దు తిరుగుడు విత్తనాలకు, ధాన్యం పంటలకు కనీస మద్దతు ధరను ఇవ్వాలని కోరుతూ మంగళవారం రెండో రోజూ కురుక్షేత్ర జిల్లాలోని పిప్లీలో రైతులు జాతీయ రహదారిని దిగ్బంధించారు. కాగా, తమ డిమాండ్‌ను ఆమోదించాలని లేదా తమని జైలుకు పంపాలని బికెయు నేత రాకేష్ తికాయత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నుండి జిల్లా యంత్రాంగంతో పలు దఫాలు చర్చలు జరిగాయని, కానీ ఇంతవరకు ఎలాంటి ఫలితం లేదని నిరసన ప్రాంతం వద్ద రైతు నేతలు తెలిపారు. ఢిల్లీని చండీఘడ్‌తో కలిపే పిప్లీకి సమీపంలో 44వ నెంబరు జాతీయ రహదారిపై, మరికొన్ని మార్గాల్లో రైతులు బైఠాయించారు. దీనిపై మహాపంచాయత్ నిర్వహించిన తర్వాత సోమవారం మధ్యాహ్నం నుండి ఈ దిగ్బంధన కార్యక్రమం జరిగింది. భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) నేత తికాయత్ మాట్లాడుతూ, సోమవారం రాత్రి జిల్లా యంత్రాంగంతో రెండుసార్లు సమావేశమయ్యామని, కానీ ఫలితం లేదని చెప్పారు. ఇలా ప్రతిష్టంభన కొనసాగుతుండగానే, కొంతమంది రైతులు ఎండ వేడి నుండి కాపాడుకునేందుకు హైవేపై టెంట్లు వేశారు. "రైతులు నిరసన విరమించరు, రిక్త హస్తాలతో వారు ఇక్కడ నుండి వెళ్ళరు, వారి డిమాండ్‌ను ప్రభుత్వం తీర్చాలి లేదా వారిని జైలుకు పంపండి" అని తికాయత్ విలేకర్లతో అన్నారు. రైతుల స్థానిక కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతలు చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారు.

రాష్ట్రంలో 36,414 ఎకరాల్లో పొద్దు తిరుగుడు సాగు చేశారు. 8,528 మంది రైతు కుటుంబాలు ఈ పంటపై ఆధారపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరిహారం కింద కేవలం రూ.29.13 కోట్ల విదిలించి చేతులు దులిపేసుకుంది. క్వింటాల్‌కు రూ.6400 చొప్పున కనీస మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వమే విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ధాన్యం రైతుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. కనీస మద్దతు ధర ఇవ్వడమనే అంశం కేవలం హర్యానా రైతులనే కాదని, యావత్ రైతాంగాన్ని ప్రభావితం చేస్తోందని అన్నారు.

కనీస మద్దతు ధరతో పాటూ ఇటీవల షహబాద్‌లో నిరసన సందర్భంగా అరెస్టు చేసిన 9మంది రైతు సంఘ నేతలను కూడా విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ రహదారి దిగ్బంధనాన్ని తొలగించేలా రైతులను ఒప్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని త్వరలోనే ఒక పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నట్లు కురుక్షేత్ర ఎస్‌పి భోరియా చెప్పారు. జాతీయ రహదారిని దిగ్బంధించినందుకు సంబంధిత చట్టాల నిబంధనల మేరకు ఆందోళనకారులపై తాజాగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పిప్లీ ధాన్యం మార్కెట్‌కు రెండు కిలోమీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించారు. అయితే అక్కడ రైతులు మహాపంచాయత్ నిర్వహించి ఆ ఆంక్షలను ఉల్లంఘించారని భోరియా చెప్పారు. పిప్లీ ధాన్యం మార్కెట్ వద్ద బికెయు (చారుని) 'ఎంఎస్‌పి దిలావో, కిసాన్ బచావో మహాపంచాయత్' అని పిలుపిచ్చింది. ఆ తర్వాత రైతులు హైవేని దిగ్బంధించారు. తికాయత్, ఒలింపిక్ మెడలిస్ట్ బజరంగ్ పునియా సహా వివిధ ఖాప్‌ల నేతలు మహాపంచాయత్‌కి హాజరయ్యారు. రైతులతో కలిసి తికాయత్ కూడా హైవే బైఠాయించారు. హర్యానా, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లకు చెందిన రైతులు ఈ మహా పంచాయత్‌కి హాజరయ్యారు. రెండు రహదారులను రైతులు ఆక్రమించారని కురుక్షేత్ర డిప్యూటీ కమిషనర్ శంతను శర్మ తెలిపారు. చర్చలకు రావాల్సిందిగా వారిని కోరుతున్నాం కానీ ముందుగా తమ డిమాండ్లు నెరవేరాల్సిందేనని వారు పట్టుబడుతున్నారని చెప్పారు.

కనీస మద్దతు ధరకు పొద్దు తిరుగుడు విత్తనాలను సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ షహబాద్ సమీపంలో హైవేని ఈ నెల 6వ తేదిన బికెయు(చారుని) చీఫ్ గుర్నమ్ సింగ్ చారుని నేతృత్వంలో రైతులు దిగ్బంధించారు. పోలీసులు జల ఫిరంగులతో, లాఠీలతో ఆందోళనకారులను చెల్లి చెదురు చేశారు. అనంతరం బికెయు (చారుని) నేతలు తొమ్మిదిమందిని అరెస్టు చేశారు. కనీస మద్దతు ధరకు చట్టాన్ని తీసుకు రాకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనను ఎస్‌కెఎం ప్రారంభిస్తుందని తికాయత్ మహాపంచాయత్‌లో ప్రకటించారు.

చైనాలో పాలస్తీనా అధ్యక్షుని పర్యటన

బీజింగ్ : పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ మంగళవారం ఉదయం బీజింగ్ చేరుకున్నారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో పాలస్తీనా, చైనా మధ్య మైత్రీ బంధాన్ని మరింత పటిష్టపరచుకోవడం, ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుతున్న పాలస్తీనీయులకు సంఘీభావం కూడగట్టడం వంటి పలు అంశాలు చర్చకు వచ్చే అవకాశముంది. ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య చర్చలకు చైనా ఆతిథ్యం ఇవ్వడం, ఆ తర్వాత రెండు దేశాలు దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకున్న నేపథ్యంలో అబ్బాస్ పర్యటన జరుగుతోంది. రెండు దేశాల ఏర్పాటే లక్ష్యంగా సాధ్యమైనంత త్వరగా పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య శాంతి చర్చల పునరుద్ధరణకు చైనా మద్దతిస్తోందని చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించి క్రియాశీలక పాత్ర పోషించడానికి సుముఖంగా వున్నామన్నారు. అబ్బాస్ చైనా పర్యటనతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడేందుకు పునాది పడుతుందని సీనియర్ పాలస్తీనా అధికారి వ్యాఖ్యానించారు. పాలస్తీనా ఫతా కేంద్ర కమిటీ సభ్యుడు, అరబ్ దేశాలు, చైనాతో సంబంధాల కమిషనర్ అయిన అబ్బాస్ జాకి జిన్హువాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, చైనా, పాలస్తీనాలు 'సోదరుల కన్నా సన్నిహితమైన మిత్రులని' వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు వారి కీలక ప్రయోజనాల సమయంలో పరస్పరం సహకరించుకుంటాయని చెప్పారు. పాలస్తీనా ప్రజలు తమ చట్టబద్ధమైన హక్కులన పునరుద్ధరించుకోవడానికి, 1967 సరిహద్దుల ప్రాతిపదికన తూర్పు జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు చైనా గట్టి మద్దతునిస్తుందని చెప్పారు. పాలస్తీనా సమస్యకు సమగ్ర పరిష్కారం కావాలంటూ ఐక్యరాజ్య సమితిలో చైనా కోరడాన్ని ఆయన అభినందించారు. అబ్బాస్ జరిపే పర్యటనతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయని అన్నారు.

బెంబేలెత్తిస్తున్న బిపర్‌జోయ్

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లను వీడి బయటకు రావొద్దని హెచ్చరించింది. ఈ తుపాను కారణంగా ఈ నెల 15 వరకు పాఠశాలలకు సెలవులను గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.

67 రైళ్లు రద్దు

అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్‌జోయ్ తుపాను దూసుకొస్తుండటంతో ప్రభుత్వాలు ముందస్తు సహాయక చర్యలు మొదలుపెట్టాయి. సముద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నవారిని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కచ్, ద్వారక ప్రాంతాల్లో దాదాపు 12వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. అలాగే ఈ తుపానుతో పశ్చిమ రైల్వే పరిధిలో వందకు పైగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇప్పటివరకు 67 రైళ్లను అధికారులు రద్దు చేయగా మరో 56 రైళ్ల ప్రయాణాన్ని కుదించారు. అటు ముంబయిలో ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు కూడా ఆటంకం వాటిల్లుతోంది. అటు కాండ్లా పోర్టులో షిప్పింగ్ కార్యకలాపాలను నిలిపివేశారు. అక్కడి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

రంగంలోకి సైన్యం

బిపర్‌జోయ్ తుపాను ప్రభావం గుజరాత్‌పై అధికంగా ఉంటుందని అంచనాలు వెలువడ్డంతో విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉండగా, తాజాగా భారత సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఇప్పటికే 21 వేల మందిని సహాయక శిబిరాలకు తరలించారు. మరోవైపు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అవసరమైన సామగ్రితో ఆయా ప్రాంతాల్లో సైన్యం సిద్ధంగా ఉంది. ఎన్‌డిఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు చేపట్టేందుకుగాను సిద్ధంగా ఉన్నామని భారత సైన్యం పేర్కొంది. ప్రధానంగా భుజ్, జామ్‌నగర్, గాంధీగావ్, వడోదరా, గాంధీనగర్‌తోపాటు నలియా, ద్వారక, అమ్రేలీ ప్రాంతాల్లో తమ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది. బాధితులకు ఆహారం, నీరు, తాత్కాలిక వసతి కల్పించడంతోపాటు ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న వారిని రక్షించేందుకు అవసరమైన సామగ్రితో సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

గుజరాత్ ముఖ్యమంత్రికి మోడీ ఫోన్

రాష్ట్రానికి తుపాను ముప్పు నేపథ్యంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ముంబయిలోనూ వర్షాలు ? జుహూ బీచ్‌లో నలుగురి మృతి

తుపాను ప్రభావంతో ముంబయిలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సముద్ర తీరం వద్ద గస్తీ చేపట్టారు. అయితే, అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా సోమవారం సాయంత్రం జుహూ బీచ్‌లో నలుగురు యువకులు సముద్రంలోకి వెళ్లారు. అలల ధాటికి వారు గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు చేపట్టగా.. నలుగురి యువకుల మృతదేహాలను మంగళవారం వెలికితీశారు. అటు గుజరాత్‌లోనూ ముగ్గురు మృతిచెందారు. తుపాను ప్రభావంతో బలమైన గాలులు వీస్తుండటంతో ఇప్పటికే అనేక చెట్లు నేలకూలాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

తమిళనాడులో ఇడి హల్‌చల్

- రాష్ట్ర సచివాలయంలో తనిఖీలు
- విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ కార్యాలయాలు, నివాసాల్లో సోదాలు
- బిజెపి జిత్తులు ఫలించబోవన్న స్టాలిన్

చెన్నయ్ : తమిళనాడులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు మంగళవారం నాడు హల్‌చల్ చేశారు. రాష్ట్ర సచివాలయంలోనూ విస్తృత తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర విద్యుత్ శాఖ, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీకి చెందిన కార్యాలయాలు, నివాసాల్లో విస్తృతంగా సోదాలు జరిపారు. చెన్నయ్‌లోని సచివాలయంలో ఉన్న మంత్రి కార్యాలయంతో పాటు కరూర్‌లోని కార్యాలయంలోనూ, నివాసాల్లోనూ ఇడి అధికారులు తనిఖీలు నిర్వహించారు. రెండు వారాల కిందటే ఆదాయపన్ను శాఖ (ఐటి) అధికారులు సెంథిల్ అనుచరులు నివాసాలు, కార్యాలయాలపై దాడులు నిర్వహించాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఇడి రంగ ప్రవేశం చేసి ఏకంగా సెంథిల్ కార్యాలయాలపైనే సోదాలు జరపడం చర్చనీయాంశమైంది. ఈ దాడుల్లో ముగ్గురు ఇడి అధికారులు, మరో ఇద్దరు బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు. మంత్రి వ్యక్తిగత సహాయకులును కూడా వారివారి కార్యాలయాల్లో ఇడి అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ దాడులను వ్యతిరేకిస్తూ డిఎంకె శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందని, వీటిని సహించబోమని డిఎంకె కార్యాకర్తలు పలుచోట్ల నిరసన ప్రదర్శనలు చేపట్టారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో కీలక రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఆదాయపన్ను శాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు, దర్యాప్తులు చేస్తున్నాయని, ఈ మూడు సంస్థలు పూర్తిగా బిజెపి చేతిలో రాజకీయ కీలుబొమ్మలుగా మారాయన్న విమర్శలు ఎదుర్కొంటున్న సంగతి విదితమే.

బిజెపి ఆగడాలు సాగవు : స్టాలిన్

రాష్ట్ర సచివాలయంలోని సెంథిల్ కార్యాలయంలో ఇడి చేసిన దాడులను తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. బిజెపి ఆగడాలు సాగబోవని తెలిపారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని సెంథిల్ స్పష్టం చేసినా తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇడి అధికారులు స్వాధీనం చేసుకున్న ఏ పత్రానికైనా సమాధానమిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'సచివాలయంలో సోదాలు చేపట్టాల్సిన అసరం ఏమొచ్చిందో అర్థం కావడం లేదు. సచివాలయంలో కూడా సోదాలు చేయగలమని బెదిరించడానికా ఇదంతా? రాజకీయ దుర్దేశ్యంతోనే ఇలాంటి ఆగడాలకు దర్యాప్తు చర్యలకు పాల్పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనం' అని స్టాలిన్ పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఆధీనంలోని జాతీయ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపియేతర పార్టీలు అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బిజెపి ఇలాంటి దురాగతాలకే పాల్పడుతోందని ఆయన విమర్శించారు. తమిళనాడులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించిన రెండు రోజులకే ఇడి దాడులు చోటుచేసుకున్నాయంటే అర్థమేంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి బెదిరింపు ధోరణలు సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్గిస్తాయని, కేంద్రం జిత్తుల మారి ఆగడాలు తమిళనాడులో ఫలించబోమని స్టాలిన్ స్పష్టం చేశారు.

స్కాట్లండ్‌లో బస్సు కార్మికుల సమ్మె

డూండీ సిటీ : వేతనాలు, విధులకు సంబంధించిన నియమ నిబంధనలపై ఏడాది కాలంగా నలుగుతున్న వివాదం నేపథ్యంలో స్కాటిష్ బస్సు కంపెనీ ఎక్స్‌ప్లోర్ డూండీ కార్మికులు 12వారాల సమ్మెకు దిగారు. డూండీ నగరవ్యాప్తంగా సోమవారం పికెటింగ్‌లు నిర్వహించారు. ఈ ప్రైవేటు బస్సు కంపెనీ కోటీశ్వరుడు ఎసాడలె బ్రదర్స్‌కి చెందింది. కంపెనీ యజమాని నీచపుటెత్తుగడలకు పాల్పడుతున్నాడని 'యూనియన్ యునైట్' విమర్శించింది. సమ్మె హక్కుపై ఇటీవల జరిగిన ఓటింగ్ సందర్భంగా ఫ్యాక్టరీల సిబ్బందిని ఓటు వేయకుండా అడ్డగించేందుకు ముందుగానే ఫ్యాక్టరీల్లో నోటీసు బోర్డులు పెట్టారని విమర్శించారు. అయినా, సమ్మె చేసేందుకే పెద్ద ఎత్తున కార్మికుల నుండి మద్దతు లభించింది. దాదాపు 93శాతం మంది కార్మికులు సమ్మెకు అనుకూలంగా ఓటు వేశారు. యునైట్ యూనియన్ నేత డౌగి మాగ్వైర్ మీడియాతో మాట్లాడుతూ, కంపెనీ యజమానుల వ్యవహార శైలిని తీవ్రంగా విమర్శించారు. చాలామంది కార్మికులకు ఇంతవరకు సిక్ జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. వందలాది పండగ శలవులు బకాయి వున్నాయన్నారు. మరోవైపు రిక్రూట్‌మెంట్ సంక్షోభం కొనసాగుతోంది. రెండంకెలకు చేరిన ద్రవ్యోల్బణంతో వేతనాల పెంపును కార్మికులు కోరుతున్నారని, కానీ యాజమాన్యం అందుకు సిద్ధంగా లేదని అన్నారు. పైగా రిక్రూట్‌మెంట్ సంక్షోభానికి వారిచ్చే సమాధానం – సెలవులు తగ్గించుకోండి, సిక్ వేతనాలు రద్దు చేసుకోండి, గంటకు అదనంగా ఒక పౌండు ఇస్తామని చెబుతున్నారని ఆయన విమర్శించారు. కోటీశ్వరులే గుత్తాధిపత్యంగా ఇలా బస్సు సర్వీసులు నడపడం తప్పని అన్నారు ప్రజలు, కార్మికుల ప్రయోజనార్ధం ప్రజా రవాణా సదుపాయాలు వుండాలని అన్నారు.

మణిపూర్‌లో కొనసాగుతున్న హింస

- ఒకరి కాల్చివేత

న్యూఢిల్లీ : మణిపూర్‌లో ఇంకా హింసాత్మక సంఘటనలు కొనసాగుతున్నాయి. మరోపక్క కుకీ, మెయితి గ్రూపులు రెండూ కేంద్రం ఏర్పాటు చేసిన శాంతి కమిటీలో చేరబోమని స్పష్టం చేశాయి. 22 ఏళ్ళ గిరిజన వలంటీర్ మున్సాంగ్ నాలక్‌ను సోమవారం లోక్లాయ్‌ఫాయ్ గ్రామంలో అల్లరి మూక కాల్చి చంపిందని జోమి విద్యార్థి సమాఖ్య తెలిపింది. ఆ సమయంలో నాలక్ ఒంటరిగా నడుస్తున్నాడని తెలిపింది. చర్‌చందాపూర్‌లో గవర్నర్ అనసూయ ఉకియి పర్యటిస్తున్న తరుణంలోనే ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. నాలక్‌ను కాల్చిచంపారని, గ్రామంపై కొంతమంది వ్యక్తులు దాడిచేశారని సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో ఖమెన్‌లోక్‌లో రెండు గ్రూపుల మధ్య కాల్పులు జరిగాయి. మెయితి గ్రామస్తులు ముగ్గురు గాయపడ్డారని వార్తలందాయి. కుకీ గిరిజనుల సంస్థ అయిన కుకి ఇన్పి మణిపూర్ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది. ఒక పక్క కేంద్ర హోం మంత్రి, గవర్నర్ పర్యటన కొనసాగుతున్న సమయంలో కూడా ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం కేంద్ర ప్రభుత్వ శాంతి ప్రణాళికను అవమానపరచడమేనని పేర్కొంది. ఇదిలావుండగా, హింసాకాండ బాధితులకు దాదాపు 4వేల ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు. మెయితీల ప్రాబల్యం ఎక్కువగా కలిగిన ఇంఫాల్ లోయకు చెందిన ఐదు గ్రూపుల సమాఖ్య అయిన సిఓసిఓఎంఐ (మణిపూర్ సమగ్రతపై సమన్వయ కమిటీ) కూడా శాంతి చర్చల్లో పాల్గొనేందుకు తిరస్కరించింది. కుకీ గ్రూపులు పాల్పడుతున్న నార్కో టెర్రరిజాన్ని నియంత్రించాలన్న తమ డిమాండ్ నెరవేరకపోతే చర్చలకు హాజరయ్యేది లేదని స్పష్టం చేసింది.

homefirst
We'll take you home

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్,
CIN:L65990MH2010PLC240703,
వెబ్‌సైట్: homefirstindia.com ఫోన్ నం.: 180030008425 ఇ మెయిల్ ఐడి: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (రూల్ 8(6) క్రింద నోటీసు) క్రింద సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయం.
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువసంతకందారుడు బాకీ ఉన్న వాటికి సంబంధించి సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూల్స్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. దయచేసి దిగువ పేర్కొన్న మా నోటీసును చూడండి, మీరు మాకు చెల్లించవలసిన బకాయిలు అందులో పేర్కొన్న విధంగా రిజర్వ్ ధరను నిర్ణయించడం ద్వారా పేర్కొన్న వార్తాపత్రికలో వేలం నోటీసును ప్రచురించినట్లు మేము తెలియజేసాము. పేర్కొన్న తేదీలో షెడ్యూల్ చేయబడి వేలం జరిగింది. బిడ్డర్ లేకపోవడంతో వేలం విజయవంతం కాలేదు. కంపెనీ బకాయిల చెల్లింపు కోసం కంపెనీకి అంగీకరించే నిబంధనల ప్రకారం, షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా సురక్షితమైన ఆస్తి(లు) ప్రైవేట్ ఒప్పందం ద్వారా "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఆధారం ఏమిటి" ప్రాతిపదికన అమ్మకానికి అందుబాటులో ఉన్నాయని ప్రజలకు సమాచారం అందించబడింది. సబ్జెక్ట్ చట్టం మరియు నిబంధనల ప్రకారం, కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని 15 రోజులలోపు డిశ్చార్జ్ చేయడానికి మిమ్మల్ని అనుమతించడానికి మేము మీకు ఈ నోటీసును జారీ చేస్తాము. ఈ నోటీసు యొక్క తేదీ మరియు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తిరిగి తీసుకోండి, లేని పక్షంలో బాధ్యతలను విడుదల చేయడానికి ఆస్తులు విక్రయించబడతాయి. ఇది సబ్జెక్ట్ యాక్ట్ లేదా అమలులో ఉన్న ఇతర చట్టం కింద ఏదైనా కంపెనీకి లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.
సర్ఫేసీ చట్టం/నిబంధనల నిబంధనలకు అనుగుణంగా విక్రయం జరగాలి. ఆసక్తిగల పార్టీలు మరిన్ని వివరాలు/స్పష్టతలు మరియు వారి ఆఫర్‌లను సమర్పించడం కోసం అధీకృత అధికారిని సంప్రదించవచ్చు.

క్ర. సం	హామీదారులు/ఎకౌంట్ పేరు	ఆస్తి/ఆస్తి యజమాని యొక్క వివరాలు	డిమాండ్ నోటీసు నాటికి బకాయి మొత్తం (ఐఎన్ఆర్ లో)	విక్రయ నోటీసు తేది	న్యూస్‌పేపర్	ఇ–వేలం తేది	రిజర్వు ధర (ఐఎన్ఆర్ లో)	అధీకృత అధికారి నంబర్
1.	పూల హరికృష్ణ, పూల నాగ శిరీష	ఫ్లాట్ నం.టిఎఫ్–3, శ్రీ రాజరాజేశ్వరి ప్లాజా, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నం.94/2, శ్రీ రాజరాజేశ్వరి ప్లాజా, రామవరప్పాడు గ్రామం మరియు జి.పి. గుణదల ఎస్ఆర్ఓ విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్–521108. బిజినెస్ స్టాండర్డ్ మరియు ప్రజాశక్తి	11,27,285	10-05-2023	Busines Standard and prajasakti	10-06-2023	12,19,400	9491222189

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది: 14.06.2023
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి ద్వారా సంతకం,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

మీ కోసం

సూదిలో దారం సులభంగా ఎక్కాలంటే దారాన్ని గమ్‌టేపులో చుట్టి టేప్‌ని చిన్న ముక్కలా మొనతేలేలా కత్తిరించుకోవాలి. ఇప్పుడు ఈ టేప్ ముక్కను సూది రంధ్రం గుండా పోనిస్తే దాంతో పాటే దారం కూడా వచ్చేస్తుంది.

జీవన సౌరభం

అజ్ఞానం కన్నా నిర్లక్ష్యమే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది.

JEEVANA జీవన the family

బడికొస్తున్నాం...!

కొత్త ఆశలతో... అల్లరి చేస్తూ
కొత్త దుస్తులతో... సందడి చేస్తూ
వస్తున్నాం ... మేమొస్తున్నాం

బుడి బుడి అడుగులతో వడివడిగా
దివిని, భువిని ఏకం చేస్తూ...
వస్తున్నాం... మేమొస్తున్నాం

గురువులు నేర్పే పాఠం కోసం
పలకా బలపం పట్టేటందుకు
వస్తున్నాం... మేమొస్తున్నాం

అక్షరాలను నేర్చేటందుకు
ఆటలు ఆడి పాటలు పాడేందుకు
వస్తున్నాం... మేమొస్తున్నాం

చదువులు బాగా చదువుకుని
ఒప్పిస్తాం... మేం మెప్పిస్తాం

బుడతలు కాము చిరుతలమని
చెప్పేస్తాం... మేం చూపిస్తాం

కాన్వెంట్ బడులకు పోటీగా
సాధిస్తాం... మేం రాణిస్తాం

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
77802 77240



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఐదు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

- మహ్మద్ షారుక్ అయాన్,
4వ తరగతి,
షామ్రాక్ ఇంటర్నేషనల్ స్కూలు,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా .

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రక్తహీనత నుంచి బయటపడండి

ప్రపంచ జనాభాలో 30 శాతానికి పైగా ఎనిమిక్ (రక్తహీనత)తో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) తెలిపింది. దీనివల్ల అతిగా అలసట, బలహీనంగా మారడం, ఊపిరి తీసుకోవడం ఇబ్బంది, రాత్రివేళల్లో గుండె వేగంగా కొట్టుకోవడం, చర్మం పాలిపోవడం, జుట్టు అధికంగా ఊడిపోవడం వంటి సమస్యలు వస్తాయి. 15 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు మహిళలలో సుమారు 50 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం చెబుతోంది. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదమూ ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే రక్తహీనత నుంచి బయటపడే సూచనలు ఇస్తున్నారు.

- శరీరంలోని ఎర్ర రక్త కణాల్లో ఖనిజాల లోపం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కణాలకు ఆక్సిజన్ తక్కువగా చేరి అలసట వస్తుంది. నిత్యం నీరసంగా ఉండి ఏ పనిమీద ఏకాగ్రత ఉండదు. ఈ లక్షణాలు ఉంటే ఐరన్ లోపం లేదా ఐరన్ డెఫిషియన్సీ ఎనీమియాతో బాధపడుతున్నారని అర్థం. శరీరం స్వతహాగా ఈ ఖనిజాన్ని ఉత్పత్తి చేయలేదు. అందుకే తినే ఆహారంలో ఐరన్ ఉండేలా చూసుకోవాలి.
- వెజ్, నాన్ వెజ్ ఆహార పదార్థాల్లో ఉండే ఐరన్ వల్ల ఎనీమియా సమస్య నుంచి బయటపడొచ్చు. మటన్, చికెన్, రెడ్ మీట్, లివర్‌లోలో పుష్కలంగా ఐరన్ ఉంటుంది. రక్తాన్ని వృద్ధిచేసే ఖనిజాలు ఉంటాయి. గుడ్లు, చేపల్లో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి తక్షణ శక్తి సమకూర్చుతాయి.
- క్యాబేజీ, పాలకూర వంటి ఆకుకూరలు, బఠాణీ, చిక్కుడు వంటి కాయగూరల్లోనూ ఐరన్ లభిస్తుంది. ఈ రకంగా లభించే దాన్ని నాన్ హీమ్ ఐరన్‌గా పిలుస్తారు.
- పచ్చి క్యాబేజీలో ఐరన్ ఖనిజం చాలా ఎక్కువగా ఉంటుంది. ఉడికిస్తే దానిలోని ఐరన్, సి విటమిన్ శాతం తగ్గిపోతుంది. మరిగిస్తే మరింత ఐరన్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. అందుకే పచ్చి క్యాబేజీనే మంచిదంటున్నారు నిపుణులు.
- పాలకూరలో ఆక్సలేట్స్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి సాధారణంగా ఐరన్‌ను బంధించి ఉంచుతాయి. పాలకూరను ఉడికించినప్పుడు ఆక్సలేట్లు నీటిలోకి విడుదల అవుతాయి. అప్పుడు పాలకూరలో ఉన్న ఐరన్ శరీరం గ్రహించడానికి వీలుగా అందుబాటులోకి వస్తుందని నిపుణులు అంటున్నారు.
- కాలే, బ్రకోలీ, కాలిఫ్లవర్, వాటర్‌క్రెస్‌లో విటమిన్ 'సి' తో పాటు ఐరన్ కూడా ఉంటుంది. ఇలా సహజ ఆహార వనరుల నుంచి ఐరన్‌ను పొందితే రక్తహీనత సమస్య తగ్గుతుంది.

ఎండాకాలం అనగానే మండే ఎండలే కాదు.. పెళ్లిళ్లు, ఫంక్షన్లు కూడా గుర్తుకొస్తాయి. శుభకార్యాలకు వేసుకెళ్లేందుకు ఎన్నాళ్లో నుండో బీరువాలో దాచి, ఉంచిన పట్టు బట్టలు ఇప్పుడే బయటికి తీస్తారు. ధరిస్తారు. అయితే ఎటిపై అనుకోకుండా ఏదైనా మరకలు పడితే సాధారణ దుస్తుల్లా వాటిని ఉతకలేం. కట్టుకున్న ప్రతిసారీ డ్రైవాష్ చేయించడం కూడా మంచిది కాదు. మరేం చేయాలి.. పట్టుబట్టలపై పడిన రకరకాల మరకలను ఎలా తొలగించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

పట్టుబట్టలపై మరకలు ఇలా వదిలించండి..

మరకలు పడకుండా ఉన్న పట్టుబట్టలు ఉతకాలంటే ముందుగా ఆ బట్టలు మునిగేంత వరకు నీళ్లు పోసి అందులో గళ్లుప్పు కలిపి, ఆ నీటిలో పావుగంట నానబెట్టాలి. ఆ తరువాత తేలికపాటి రసాయనాలు గల షాంపు గానీ, కుంకుడుగాయ రసం గానీ కలిపిన నీటిలో మరో పావుగంట ఉంచాలి. ఆ తరువాత సాధారణ నీటిలో శుభ్రం చేయాలి.

- చాక్లెట్ మరకలు పడితే వేడినీటిలో జాడించి ఉతికితే పోతాయి.
- పెరుగు, వెన్న వంటి మరకలు పడితే మరకపై ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను వేసి మెత్తని వస్త్రంతో రుద్దితే మరక పోతుంది.
- కాఫీ లేదా టీ మరకలు పడితే కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను పూస్తే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే వేడి నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ వేసి ఆ నీటిలో ఉతకాలి.
- బురద మట్టి మరకలు పడితే బాగా ఆరనిచ్చి కార్బన్ టెట్రాక్లోరైడ్‌తో తుడిచి ఉతికితే సరిపోతుంది.
- షూ పాలిష్ మరకలు పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్ది ఆ తర్వాత ఆల్కహాల్ పూయాలి.
- ఇంక్ లేదా లిప్‌స్టిక్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుక నుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ పూయాలి. మరక పూర్తిగా పోయేవరకు నీటిని వాడరాదు.
- నెయిల్ పాలిష్ పడితే ఆ భాగం వరకు అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది.

ఇలా భద్రపరుచుకోవాలి..

- పట్టుబట్టలను విడిగా ఉంచకుండా ప్లాస్టిక్ సంచుల్లో లేదా పేపర్, కాటన్ సంచుల్లో ఉంచాలి.
- ఈ బట్టలు పెట్టిన చోట ఎక్కువ గాలి, కాంతి లేకుండా చూడాలి.
- బీరువాలో నేరుగా కాకుండా కవరులో పెట్టి పెట్టాలి.
- అప్పుడప్పుడు బయటకు తీసి గాలి సోకనీయాలి. లేకపోతే ముడతలు పడిన చోట చిరుగులు పడే అవకాశం ఉంది.

నూనె మరకలు పోవాలంటే..

- పట్టు చీరను నలు చదరంగా ఉండే ప్రదేశంలో పరుచుకోవాలి. నూనె మరక ఉన్న చోట బేకింగ్ సోడా, కార్న్ స్టార్చ్ లేదా ఉప్పు లాంటి పీల్చుకునే పొడిని మందమైన పొరగా మరకపై బాగా అద్దాలి.
- ఇలా 2 గంటలు వరకు ఉంచాలి. ఇలా చేస్తే.. మరకపై ఉన్న పొడి నూనెను బాగా పీల్చుకుంటుంది.
- తరువాత ఆ పొడిని తడి బట్టతో లేదా మెత్తటి కుచ్చులున్న బ్రష్‌తో కాని లేదా ఒక శుభ్రమైన తెల్లటి బట్టతో కాని రుద్దుతూ ఉండాలి. ఇంకా మరక మిగిలి ఉంటే, మళ్లీ మొదటినుండీ ఈ ప్రక్రియను చేయాలి. ఈ పద్ధతి వల్ల ఫాబ్రిక్ దెబ్బతినకుండా మరక పోతుంది.
- రెండవ పద్ధతి ఏమిటంటే, కొద్దిగా డిష్ వాషింగ్ లిక్విడ్‌ను మరక పై రుద్దాలి. ఆ తరువాత మొత్తమంతా కాకుండా నీటి మరక ఉన్నచోటే జాగ్రత్తగా తడి చేసుకోవాలి. ఇప్పుడు మరక పై ఉన్న తడి ప్రదేశాన్ని హెయిర్ డ్రైయర్‌తో, చల్లని గాలిలో లేదా ఫ్యాన్ ముందు ఆరబెట్టాలి. ఇలా చేస్తే కూడా నూనె మరక పోతుంది.

'ఆదిపురుష్' కోసం భారీగా టికెట్ల కొనుగోలు

ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ రాముడి పాత్రలో సీతగా కృతి సనన్ నటిస్తున్న ఈ సినిమా జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాకు భారీగా బిజినెస్ జరుగుతోందని తెలుస్తోంది. ఇండస్ట్రీకి సంబంధించిన పలువురు సెలబ్రెటీలు ఈ సినిమా ప్రమోషన్స్‌ని భుజాన వేసుకున్నారు. తాజా సమాచారం ప్రకారం వివిధ ఫౌండేషన్స్ కోసం సినీ తారలు ఆదిపురుష్ టికెట్స్ కొంటున్నారు. పేద పిల్లలకోసం.. అనాథ పిల్లల కోసం అంటూ ఇప్పటికే రణబీర్ కపూర్ 10 వేల టికెట్లు, రామ్ చరణ్ 10 వేల టికెట్లు, అభిషేక్ అగర్వాల్ 10 వేల టికెట్లు, అనన్య బిర్లా 10 వేల టికెట్లు కొన్నారు. టీ సిరీస్ ఏకంగా 12 వేల టికెట్లు, మంచు మనోజ్ 2,500 టికెట్లు, శ్రేయాస్ మీడియా ఖమ్మం జిల్లాలోని రామాలయాలకు ఒక్కొక్క దేవస్థానానికి 101 టికెట్లు ఇవ్వనున్నారు.

'విక్రమ్ రాథోడ్'లో విజయ్ లుక్

విజయ్ ఆంటోనీ వైవిధ్యభరితమైన పాత్రలు చేస్తూ విలక్షణ నటుడుగా పేరు తెచ్చుకున్నారు. బిచ్చగాడు 2 సినిమాతో సక్సెస్ అందుకున్నారు. అదే జోష్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'విక్రమ్ రాథోడ్' సినిమాతో ముందుకు రాబోతున్నారు. అపోలో ప్రొడక్షన్స్, ఎస్ఎన్ఎస్ మూవీస్ సంయుక్త సమర్పణలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు బాబు యోగేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రావూరి వెంకటస్వామి, కౌసల్య రాణి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ముఖంపై గాయాలతో, సీరియస్ లుక్‌లో విజయ్ ఆంటోని కనిపిస్తున్నారు. ఎవరో పిస్టోల్‌తో ఆయన్ను గురిపెట్టడం చూపిస్తూ సినిమా పట్ల ఆసక్తి రేకెత్తించారు. శ్రీ శివ గంగ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోంది.

మృణాల్, విజయ్ జంటగా

పరుశురామ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేయనున్నారు. అందులో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌ను ఎంపిక చేశారు మేకర్స్. ప్రేమకథా చిత్రంగా రానున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుతం పరశురామ్ బాలకృష్ణతో ఓ సినిమా నిర్మించనున్నారు. ఇది పట్టాలెక్కడానికి ఇంకా సమయం పడుతుంది. ఈలోపు విజయ్ దేవరకొండ సినిమా పూర్తిచేయాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న 'ఖుషి' చివరి షెడ్యూల్ జరుగుతోంది. దీని తర్వాత పరశురామ్ సినిమా మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక విజయ్ దేవరకొండతో నటించడం తన కల అని మృణాల్ ఠాకూర్ ఇప్పటికే చాలా ఇంటర్వ్యూల్లో చెప్పింది.

'ఓజీ'లో శ్రియారెడ్డి



ప్రొడక్షన్ హౌస్ ఎంటర్టైన్మెంట్-పవన్ కళ్యాణ్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఓజీ'. షూటింగ్ చివరిదశలో ఉండటంతో నిరంతరం అప్డేట్‌లను విడుదల చేస్తోంది. ఈ సినిమాలో అర్జున్ దాస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితమే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో నటి శ్రియా రెడ్డి కూడా భాగమని వెల్లడించారు మేకర్స్. ఆమె పోస్టర్ కూడా విడుదల చేశారు. శ్రియా రెడ్డి ఎంట్రీతో సినిమా పై మరింత ఆసక్తి నెలకొంది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ఈ సంవత్సరం చివరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

'భద్రాచలం' విలన్ కన్నుమూత



మలయాళ నటుడు కజాన్ ఖాన్ కన్నుమూశారు. దక్షిణాదిలో ఎన్నో సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. కేరళలో పుట్టిన కజాన్ ఖాన్ 1992లో వచ్చిన 'సెంతమిట్ పట్టు' చిత్రంతో నటుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాను తెలుగులో 'అమ్మకొడుకు' పేరుతో విడుదల చేశారు. 2001లో శ్రీహరి హీరోగా నటించిన 'భద్రాచలం' సినిమాలో కజాన్ ఖాన్ ప్రతినాయకుడిగా నటించి ప్రశంసలు అందుకున్నారు. 2015లో మోహన్‌లాల్ హీరోగా వచ్చిన 'లైలా ఓ లైలా' చిత్రం ఆయన నటించిన చివరి చిత్రం. కజాన్ ఖాన్ మరణ వార్త తెలిసి సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తున్నారు.

29న 'సామజవరగమన'



శ్రీవిష్ణు నటిస్తున్న 'సామజవరగమన' చిత్ర విడుదలతేదీ వచ్చేసింది. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూన్ 29న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ నిర్మిస్తున్నారు. గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు.

చదువుతోపాటు

క్రీడల్లోనూ ప్రావీణ్యత పెంచుకోవాలి

- చేగువేరా మెమోరియల్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు ప్రారంభం

ముగింపు కార్యక్రమంలో మెమొంటోలు అందజేస్తున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (ఎన్‌టిఆర్ జిల్లా)

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రావీణ్యతను పెంచుకొని మంచి క్రీడాకారులుగా ఎదగాలని పలువురు వక్తలు అన్నారు. చేగువేరా 95వ జయంతి సందర్భంగా చేగువేరా మెమోరియల్ రాష్ట్ర చెస్ టోర్నమెంట్ విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ప్రారంభమైంది. టోర్నమెంట్‌ను తొలుత ఉమెన్ గ్రాండ్ మాస్టర్ ప్రియాంక ప్రారంభించి మాట్లాడారు. విజయవాడ నగరంలో చేగువేరా పేరుతో రాష్ట్ర స్థాయి పోటీలు జరగడం అభినందనీయమని అన్నారు.

ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. చెస్ క్రీడ మంచి విజ్ఞానంతో పాటు ఆసక్తిని కలిగి స్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి పెంచుకొని సాధన చేస్తే మంచి క్రీడాకారులుగా తయారవుతారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరగాలని ఆకాక్షించారు. పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు రూ.40 వేల ప్రైజ్‌మనీతోపాటు 25 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. చేగువేరా చెస్ పోటీల నిర్వహణ కమిటీ అధ్యక్షులు, పాపులర్ షూ మార్టు అధినేత చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగిం చాలన్న ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.రామన్న మాట్లాడుతూ ఎపి చెస్ అసోసియేషన్, ఎన్‌టిఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు డి. రమాదేవి, నక్కా వెంకటేశ్వర్లు, టి.క్రాంతి కిరణ్, శ్రీనివాస్, అశోక్, యు.వి.రామరాజు పాల్గొన్నారు.

సింధు, ప్రణయ్ శుభారంభం

ఇండోనేషియా ఓపెన్

జకార్తా: ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో తొలిరోజు భారత్‌ఎకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మంగళవారం జరిగిన పురుషుల, మహిళల సింగిల్స్‌లో భారత షట్లర్ల శుభారంభం చేయగా.. మహిళల, పురుషుల డబుల్స్‌లో భారత జోడీలు పరాజయాన్ని చవిచూశాయి. మహిళల సింగిల్స్‌లో పివి సింధు 21-19, 21-15తో గ్రెగోరియా మరిస్కా(ఇండోనేషియా)పై, పురుషుల సింగిల్స్‌లో 7వ సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ 21-16, 21-14తో కెంటో నిషిమోటో(జపాన్)పై సునాయాసంగా విజయం సాధించారు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రీ గోపీచంద్ జంట 22-20, 12-21, 16-21తో జపాన్‌కు చెందిన ఇవాంగ-నకనిషి చేతిలో, పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్-ధృవ్ కపిల జోడీ 21-12, 6-21, 20-22తో 7వ సీడ్ మలేషియా జోడీ చేతిలో పరాజయాన్ని చవిచూశారు. పురుషుల డబుల్స్‌లో 7వ సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ 21-12, 21-17తో బల్గేరియాకు చెందిన క్రిస్టో పొపొవ్ జోడీపై నెగ్గి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు.

ఇండియా-ఏ మహిళల గెలుపు

- హాంకాంగ్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం
- మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2023

ముంబయి: ఆసియాకప్ టోర్నీకి ముందు జరుగుతున్న మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2023 ఇండియా-ఏ జట్టు ఘన విజయం సాధించింది. హాంకాంగ్ మహిళలతో మంగళవారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 9వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన ఇండియా-ఏ కెప్టెన్ శ్వేతా షెహ్రావత్ తొలిగా బౌలింగ్ ఎంచుకోగా.. హాంకాంగ్ జట్టును 14ఓవర్లలో 34పరుగులకే పరిమితం చేశారు. యువ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ మూడు ఓవర్లు బౌలింగ్ చేసి రెండు పరుగులే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టింది. శ్రేయాంకతోపాటు మన్నత్ కశ్యప్ కూడా రెండు ఓవర్లలో రెండు పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీసుకుంది. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత అమ్మాయిలు చెలరేగారు. కేవలం ఆరు ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు. కెప్టెన్ శ్వేత అవుటైనా.. తెలుగమ్మాయి గొంగడి త్రిష, ఉమా ఛెత్రీ ఇద్దరూ అద్భుతంగా ఆడి జట్టుకు విజయం అందించారు. ఈ టోర్నీలో ఇండియా-ఎ అమ్మాయిలు తర్వాతి మ్యాచుల్లో థాయ్‌ల్యాండ్-ఎ, పాకిస్తాన్-ఎ జట్లతో తలపడనుంది. కాగా, ఈ మ్యాచ్‌లో చెలరేగిన శ్రేయాంక పాటిల్ డబ్ల్యూపిఎల్‌లోనూ రాణించింది. అలాగే బిసిసిఐ ఈ ఏడాది ప్రారంభించిన మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్)లో ఆమె ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68